నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 19, జనవరి 2026 16 పేజీలు






# పుర పోరుపై.. ఫోకస్



## గెలుపు గుర్రాలను పోటీలో నిలిపేందుకు కసరత్తు

ప్రభాతవార్త,
నడిగూడెం,(సూర్యాపేట) :
మున్సిపల్ ఎన్నికలకు వివిధ రాజకీయ పక్షాలు సన్నద్ధమవుతున్నాయి. రిజర్వేషన్లు ప్రకటించడంతో ఆయా పార్టీల అధిష్టానాలు అభ్యర్థుల ఎంపికకు కసరత్తు ప్రారంభించారు. గెలుపు గుర్రాలకు టికెట్లు ఇచ్చి ఎన్నికల్లో గెలిపించేందుకు వ్యూహాలను రచిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి, భారత రాష్ట్ర సమితి, వామపక్షాలైన సిపిఎం, సిపిఐ పార్టీలు సైతం పోటీలో నిలిచేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. రాజకీయ పార్టీలు మున్సిపాలిటీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పావులు కదుపుతున్నాయి.

- మెజార్టీ స్థానాలు కైవసం చేసుకునేందుకు రాజకీయపక్షాల వ్యూహాలు
- ఎక్కువ స్థానాలు గెలుచుకుంటామంటున్న కాంగ్రెస్
- కాంగ్రెస్, బీజెపి మధ్య ప్రధాన పోటీ అంటున్న బీజెపి
- ఒంటరిగానే నిలుస్తామంటున్న బీఆర్ఎస్
- రిజర్వేషన్ల ఖరారుతో అభ్యర్థుల ఎంపికలో రాజకీయ పక్షాల తలమునకలు

2 లో..



## మారుతున్న మున్సిపల్

## జాతీయ రహదారిపై వాహనాల రద్దీ





# సీఎం గారు.. ఏదీ స్వామి భక్తి?

- యాదాద్రి పై హామీలు నీటి మూటలేనా...!
- ఆలయానికి ట్రస్టు వేయరేం...
- యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధి సాక్షిగా చెప్పి రెండేళ్లు
- టీటీడీ తరహా కమిటీ ఏర్పాటుకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టి ఏడాది
- ధర్మకర్తల మండలి ఏర్పాటు చేయరు... ఇది మీకు ధర్మమేనా...
- పాలక మండలి లేక గాడి తప్పిన పాలన

2వ పేజీలో..

# రాజకీయ ముఖచిత్రం

యాదాద్రి
భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :
జిల్లా మున్సిపల్ రాజకీయాల్లో అత్యంత ఉత్కంఠగా ఎదురు చూసిన రిజర్వేషన్ల ప్రక్రియ కీలక ఘట్టం ముగిసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని మొత్తం ఐదు మున్సిపాలిటీల చైర్మన్ పదవులను ప్రభుత్వం మహిళలకు (నారీమణులకు) రిజర్వ్ చేయడంతో స్థానిక రాజకీయ సమీకరణలు ఒక్కసారిగా తారుమారయ్యాయి. ఎన్నో ఆశలు పెట్టుకున్న బడా నేతల లెక్కలు తప్పగా, మహిళా రాజకీయ ప్రతినిధుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.జిల్లాలోని ప్రధాన మున్సిపాలిటీలైన యాదగిరిగుట్ట జనరల్ మహిళ ,భువనగిరి జనరల్ మహిళ, చౌటుప్పల్ జనరల్ మహిళ, ఆలేరుబీసీ మహిళ ,మోత్కూరు ఎస్సీ మహిళాల కు చైర్మన్ పదవులు రిజర్వ్ కావడం చరిత్రలో అరుదైనపరిణామంగా చెబుతున్నారు.

- ముగిసిన రిజర్వేషన్ల కీలక ఘట్టం
- యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు నారీమణులకే
- ఆశావహులకు దక్కని మున్సిపల్ చైర్మన్ పీఠాలు
- నిరుత్సాహంలో బడా నేతలు
- కొందరికి మోదం.. మరికొందరికి ఖేదం
- ఇక మిగిలింది షెడ్యూలు ప్రకటన మాత్రమే

2 లో..

## పురపోరుపై ఫోకస్

### (మొదటి పేజీ తరువాయి..)

అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాల్లో జెండా ఎగురవేయాలని వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. ఈ మేరకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగేలా చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆయా మున్సిపాలిటీల, నియోజకవర్గ స్థాయిలో పార్టీ కార్యకర్తల సమావేశాలను ఒక పర్యాయము నిర్వహించి మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలని మంత్రులు,ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం చేయాలని పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు సూచించారు. కలిసి వస్తే కాంగ్రెస్ మాత్రం సిపిఎంతో పొత్తు పెట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. లేని పక్షంలో ఒంటరిగానే బరిలోకి దిగేందుకు సిద్ధమవుతుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ సర్పంచుల స్థానాలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే. అదేవిధంగా రెబల్ కాంగ్రెస్ అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో గెలుపొందారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పుకునేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామపంచాయతీ లో మెజార్టీ స్థానాలను గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జోష్ లో ఉన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా మెజార్టీ చైర్ పర్సన్స్, వార్డు సభ్యుల స్థానాలను కైవసం చేసుకునేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నారు. భారత రాష్ట్ర సమితి కూడా గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలలో రెండవ స్థానంలో నిలిచింది. గ్రామాల్లో, పట్టణాల్లో పార్టీ క్యాడర్ పటిష్టంగా ఉందని జరగబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే వ్యూహరచనలో టిఆర్ఎస్ ఉంది. ఒంటరిగానే పోటీ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచుల శాతము, సాధించిన ఓటింగ్ శాతాన్ని అంచనా వేసుకుని భారత రాష్ట్ర సమితి మున్సిపాలిటీలో కూడా గులాబీ జెండాను ఎగరవేయాలని దృఢ సంకల్పంతో కంకణం కట్టుకొని పార్టీ క్యాడర్ను ఎన్నికలకు సిద్ధం చేస్తుంది. రాష్ట్రంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి మధ్య ప్రధాన పోటీ ఉంటుందని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు అన్నారు. సికింద్రాబాద్లో విజయసంకల్ప సమ్మేళనం నిర్వహించగా సదరు కార్యక్రమంలో కేంద్ర మంత్రులతో పాటు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు కూడా పాల్గొని రెండు పార్టీల మధ్య ప్రధాన పోటీ ఉంటుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి త్వరలో ముక్కలు కావడం ఖాయమన్నారు. భారత రాష్ట్ర సమితిలో ఆస్తుల తగాదా నడుస్తుందని టిఆర్ఎస్ పార్టీ సాధ్యమైనంత తొందరలో ముక్కలవుతుందన్నారు. విజయ సంకల్ప సమ్మేళనంలో కేంద్ర మంత్రులు పార్టీ క్యాడర్కు ధైర్యాన్ని నూరిపోస్తూ పురపోరుకు సిద్ధం కావాలని మెజార్టీ స్థానాలను కైవసం చేసుకునేందుకు ఇప్పటినుంచి పక్కా వ్యూహాలతో ముందుకు సాగాలని సూచించడంతో బిజెపి శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రజలకు వివరించాలన్నారు. పట్టణాల్లో మునిసిపల్ ఎన్నికల్లో బిజెపి గెలిస్తేనే కేంద్ర ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించి మున్సిపాలిటీలను అభివృద్ధి పదంలో నడిపిస్తాం అనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. బిజెపి పార్టీ శ్రేణులంతా ఐక్యంగా మున్సిపల్ ఎన్నికల్లో పనిచేసే మెజార్టీ స్థానాలు పార్టీ ఖాతాలో పడేలా చూడాలని బిజెపి కేంద్ర మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు కోరారు. కొన్నిచోట్ల రిజర్వేషన్లు తమకు అనుకూలంగా కాకపోవడంతో ఆశావాహులు అసంతృప్తితో ఉన్నారు. వార్డు స్థానాల రిజర్వేషన్ లు నిబంధనల ప్రకారము చేపట్టినప్పటికీ తమకు అనుకూలంగా రిజర్వేషన్లు కాకపోవడంతో ఏమి చేయాలి అని ఆలోచనలో పడ్డారు.

అనుకూలంగా రిజర్వేషన్లు ఖరారైన ఆశావాహులు టికెట్లు సాధించేందుకు పార్టీ అధిష్టానాల చుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్నారు. పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులను ప్రసన్నం చేసుకుంటున్నారు. తమకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. గెలుపు గుర్రాలకి టికెట్లు ఇవ్వాలని పార్టీ అధిష్టానాలు భావిస్తున్నాయి. కొన్నిచోట్ల వార్డుల స్థానాలు మహిళలకు రిజర్వేషన్లు కావడంతో తమ భార్యలను పోటీలో నిలిపేందుకు కొందరు నాయకులు ప్రయత్నిస్తున్నారు. తమకు అవకాశం లేకపోవడంతో భార్యలకు సీట్లు ఇప్పించి గెలిపించుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 18 మున్సిపాలిటీల చైర్ పర్సన్స్ రిజర్వేషన్లు ఖరారు కాగా 14 స్థానాలు జనరల్ కేటగిరీకి రిజర్వ్ చేశారు. 7 మహిళలకు కేటాయించారు. బీసీలకు మూడు స్థానాలు రిజర్వేషన్లు కల్పించగా ఎస్సీలకు రెండు స్థానాల్లో రిజర్వేషన్లు కల్పించారు. ఎస్టీలకు రిజర్వేషన్లు దక్కలేదు. నల్లగొండ మేయర్ పీఠం జనరల్ మహిళకు రిజర్వ్ చేశారు. జనరల్ స్థానాల్లో రిజర్వేషన్లతో సంబంధం లేకుండా ఏ సామాజిక వర్గం వారైనా పోటీ పడొచ్చు. ఏడు స్థానాలు మహిళలకు కేటాయించిన సంగతి తెలిసిందే. సదరు స్థానాల్లో ఏ సామాజిక వర్గం మహిళలైనా పోటీ చేయవచ్చు. 2020లో బీసీలకు ఏడు స్థానాలు కేటాయించగా ఈసారి కేవలం మూడు స్థానాలకి పరిమితమయ్యారు. ఎస్సీలు రెండు స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఎస్ టి లకు ఒక్కటి కూడా కేటాయించకపోవడం అన్యాయం అంటున్నారు. సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ స్థానం జనరల్కు రిజర్వేషన్ చేశారు.

తిరుమలగిరి జనరల్, కోదాడ జనరల్ మహిళ, నేరేడుచర్ల జనరల్, హుజూర్నగర్ బీసీకి రిజర్వ్ చేశారు. ఈనెల 20న మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించవచ్చని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే వివిధ రాజకీయ పక్షాల నాయకులు పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలు తలమునకులయ్యారు. ఎక్కడ చూసినా రిజర్వేషన్లకు సంబంధించి చర్చ జరుగుతుంది. ఎవరికి టికెట్ ఇస్తారు, ఎవరు పోటీ చేస్తే గెలిచే అవకాశం ఉంటుంది, పార్టీ అధిష్టానాలు ఏమి ఆలోచిస్తున్నాయి, సీట్లు ఎలా సాధించాలి, గెలుపుకు ఎలా వ్యూహాలు రూపొందించి విజయం సాధించాలి తదితర అంశాలు చర్చించడంలో వివిధ పార్టీల నాయకులు మునిగి తేలుతున్నారు. రిజర్వేషన్ల ప్రకటనతో పలు పార్టీల నుండి అధికార పార్టీలో చేరేందుకు కొందరు సిద్ధమవుతున్నారు. షెడ్యూలు ప్రకటించి ఇక నామినేషన్లు వేయడము ప్రారంభించగానే చేరికలు కూడా ప్రారంభం కానున్నాయి. రాజకీయ సమీకరణలు కూడా మారనున్నాయి. ఏది ఏమైనాప్పటికీ వివిధ రాజకీయ పక్షాలు మున్సిపాలిటీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

## మారుతున్న మున్సిపల్ రాజకీయ ముఖచిత్రం

### (మొదటి పేజీ తరువాయి..)

ఒకే ఒక్క పోచంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పదవి జనరల్ కేటగిరికి రిజర్వు అయింది.గత ఎన్నికల్లో ఈ స్థానాల్లో చాలావరకు పురుషులే చైర్మన్లుగా కొనసాగగా, ఈసారి రోటేషన్ విధానం, జనాభా నిష్పత్తి, సామాజిక న్యాయ సూత్రాల ఆధారంగా ప్రభుత్వం మహిళా కోటాకు ప్రాధాన్యం ఇచ్చింది.దీంతోప్రత్యక్షంగా పోటీ చేయాలనుకున్న అనేక మంది సీనియర్ నేతలు వెనక్కి తగ్గాల్సి వచ్చింది.స్థానిక రాజకీయాల్లో కుటుంబ రాజకీయాలుమళ్లీ బలపడే సూచనలు కనిపిస్తున్నాయి.కొందరు నేతలు తమ భార్యలు, కోడళ్లు లేదా కుటుంబ మహిళా సభ్యులను ముందుకు తెచ్చే వ్యూహాలు రచిస్తున్నారు. ఆశావాహులకు అందని చైర్మన్ పీఠాలు ...గత ఐదేళ్లుగా చైర్మన్ పీఠాన్ని లక్ష్యంగా చేసుకుని నియోజకవర్గ స్థాయిలో నెట్వర్క్ నిర్మించుకున్న పలువురు నాయకులు, కౌన్సిలర్లను తమ వైపు తిప్పుకున్న వారు ఇప్పుడు పూర్తిగా నిరాశలో ఉన్నారు.వీరంతాభారీ ఖర్చులు చేశారు.వర్గ రాజకీయాలు నడిపారు.సామాజిక సమీకరణలు సిద్ధం చేసుకున్నారు.కానీ మహిళా రిజర్వేషన్ ఒక్కసారిగా వారి రాజకీయ భవిష్యత్తును ప్రశ్నార్థకంలోకి నెట్టేసింది. కొందరు నేతలు మాకు ప్రత్యామ్నాయం లేకుండా చేశారు" అంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిరుత్సాహంలో బడా నేతలు . ..తెర వెనుక రాజకీయాలు పెరుగుతున్నాయి.రిజర్వేషన్ల ప్రకటన తర్వాత జిల్లాలోని ప్రముఖ నాయకులు ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా వెళ్లి 'రిమోట్ కంట్రోల్ పాలిటిక్స్' వైపు మొగ్గు చూపుతున్నారు.ఇప్పటికే ఏ మహిళా అభ్యర్థి తమకు అనుకూలంగా ఉంటుందో గుర్తించే పనిలో ఉన్నారు.కౌన్సిలర్లను సమీకరించే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి.పార్టీల్లో అంతర్గత కుమ్ములాటలు పెరిగే ప్రమాదం కనిపిస్తోంది...

కొన్ని మున్సిపాలిటీల్లో అయితే క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కొందరికి మోదం.. మరికొందరికి ఖేదం..రిజర్వేషన్లు ప్రకటించిన వెంటనే జిల్లాలో రెండు విరుద్ధ చిత్రాలు కనిపించాయి.మోదం (ఆనందం),మహిళా సంఘాలుస్వయం సహాయక బృందాలు (శీబీబ్బి)స్థానిక మహిళా నాయకులురాజకీయాల్లో తమకు పెద్ద అవకాశం దక్కిందని సంబరపడుతున్నారు. చాలా మంది మొదటిసారి ఎన్నికల రాజకీయాల్లోకి రావడానికి సిద్ధమవుతున్నారు.ఈ రిజర్వేషన్ల వెనుక ప్రభుత్వ వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది.స్థానిక పాలనలో మహిళల భాగస్వామ్యం పెంచడం,గతంలో రిజర్వ్ కాని స్థానాలకు ప్రాధాన్యం ఇవ్వడంసామాజిక సమతుల్యత సాధించడంరాజకీయంగా కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించడం అయితే, విమర్శకులు మాత్రం ఇది పై నుంచి దిగివచ్చిన నిర్ణయం తప్ప స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోలేదని అంటున్నారు. ఇక మిగిలింది షెడ్యూలు ప్రకటనే... రిజర్వేషన్ల ప్రక్రియ ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి ఎన్నికల షెడ్యూలుపై ఉంది. మరో వారం రోజుల్లో నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముందున్న రాజకీయ పరిణామాలు ..కొన్ని మున్సిపాలిటీల్లో స్వతంత్ర కౌన్సిలర్లు కీలకంగా మారవచ్చు.అధికార పార్టీ మద్దతు ఉన్న అభ్యర్థులకే చైర్మన్ పీఠం దక్కే అవకాశం ఎక్కువ.పార్టీల్లో అంతర్గత తిరుగుబాట్లు పెరిగే సూచనలు ఉన్నాయి.

# సీఎం గారు.. ఏదీ స్వామి భక్తి"?

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధి సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు రెండేళ్లు కావస్తున్నా అమలుకు నోచుకోకపోవడం పట్ల భక్తులు, స్థానికులు, ధార్మిక వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. "ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక క్షేత్రంగారూపుదిద్దుకుంటున్న పంచ నారసింహ స్వామికొలువైన యాదాద్రి దివ్య క్షేత్రం అప్రతిష్టనుమూటగట్టుకుంటోంది. ఆలయంలో వెలుగుచూసిన ఇటీవలి పరిణామాలు దేవస్థానం పవిత్రత భక్తుల మనోభావాలను దెబ్బతీసేవిగా ఉన్నాయి. 15 ఏండ్లుగా ఇక్కడ పాలకవర్గం లేకపోవడం...దీర్ఘకాలంగా ఇక్కడే తిష్ట వేసిఅధికారులు... సిబ్బంది మూలంగా విమర్శలు వచ్చి పడుతున్నాయి. ఆలయంలో వెంటవెంటనే బయల్పడుతున్న అవినీతి వ్యవహారాలు దేవస్థానంఅభివృద్ధికి ప్రతిబంధకంగా మారుతున్నాయి.అవి ఎంతలా అంటే ఆలయ సందర్శనకు వచ్చేనారసింహ స్వామి భక్తులు విరాళాలు ఇచ్చేందుకుసంకోచించేలా మారాయి. తిరుమల తిరుపతిదేవస్థానం తరహాలోనే యాదాద్రి క్షేత్రానికి ఐఏఎస్ అధికారి ని ఈవో గా నియమించినప్రభుత్వం పాలక మండలినివేయక పోవడంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. భక్తుల నుంచి విమర్శలువచ్చే నిర్ణయాలు తీసుకుంటూ ప్రభుత్వానికి చెడ్డేరు తెచ్చేలా ఆలయ సిబ్బంది పనితీరు ఉందనేఆరోపణలు ఉన్నాయి..ఆలయానికి ట్రస్టు లేక పాలన అస్తవ్యస్తం....యాదాద్రి ఆలయానికి స్వతంత్ర ట్రస్టు ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించి రెండేళ్లు పూర్తయినా ఇప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. పాలక మండలి (ట్రస్టు బోర్డు) లేకపోవడంతో ఆలయ పరిపాలన తాత్కాలిక అధికారుల చేతిలోనే కొనసాగుతోంది. నిర్ణయాల్లో స్పష్టత లేకపోవడం, విధానాల్లో నిరంతర మార్పులు, ఆలయ నిర్వహణలో సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది.టీటీడీ తరహా కమిటీ బిల్లు ఏడాదిగా పెండింగ్...తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో యాదాద్రికి ప్రత్యేక ధార్మిక కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనికి సంబంధించిన బిల్లు గత ఏడాది మార్చి 18న నిండు అసెంబ్లీలో సాక్షాత్తు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రవేశ పెట్టి ఏడాది కావస్తున్న ఇప్పటివరకు ముందుకు కదలలేదు. దీంతో యాదాద్రి ఆలయానికి దీర్ఘకాలిక పాలనా నిర్మాణం ఏర్పడలేదు.ధర్మకర్తల మండలి ఏర్పాటు ఎప్పుడు?..ఆలయానికి శాశ్వత ధర్మకర్తల మండలి (బోర్డు ఆఫ్ ట్రస్టీస్) ఏర్పాటు చేయకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. తాత్కాలిక బాధ్యతలతో ఆలయ ప్రతిష్ఠ దెబ్బతింటోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.పాలక మండలి లేక గాడి తప్పిన పాలన... స్థిరమైన పాలక మండలి లేకపోవడంతో అభివృద్ధి పనులు నెమ్మదిగా సాగుతున్నాయిభక్తుల సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోంది. ఆలయ ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయిస్థానిక ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, వ్యాపారులు గందరగోళానికి గురవుతున్నారు.యాదాద్రికి ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలవుతాయి?ట్రస్టు ఏర్పాటు ఎందుకు ఆలస్యం?టీటీడీ తరహా కమిటీ బిల్లు ఎప్పుడు ముందుకు వస్తుంది?ధర్మకర్తల మండలి లేకుండా ఆలయ పాలన ఎలా కొనసాగుతుంది?ధార్మికంగా అత్యంత ప్రాధాన్యం కలిగిన యాదాద్రి విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన రోడ్మ్యాప్ ప్రకటించి, ట్రస్టు ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.



## జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

**చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సొంత ఊర్లకు వెళ్లి తిరిగి హైదరాబాద్ కు ప్రయాణమైన వాహనదారులతో జాతీయ రహదారి ఆదివారం కిక్కిరిసిపోయింది. సోమవారం నుండి కార్యాలయలు ప్రారంభమవుతున్నందున ఆదివారం మధ్యాహ్నం నుండి వాహనాలు వరద కొనసాగుతుంది. పట్టణ శివారులో ముందు వెళ్తున్న వాహనం బ్రేక్ వేయడంతో వరుసగా ఒకదానికి ఒకటి మూడు కార్లు ప్రమాదవశాత్తు ఢీకొట్టాయి ఈ సంఘటనలో కార్లు ధ్వంసం అయ్యాయి కానీ ఎవరికి గాయాలు కాలేదు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని క్లియర్ చేశారు. నల్లగొండ డిఎస్పి శివరామిరెడ్డి సూచనలతో నార్కెట్పల్లి సి నాగరాజు ఎస్సైలు రవి, ఇరుగు రవి తమ సిబ్బందితో ట్రాఫిక్ జామ్ కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షిస్తూ ట్రాఫిక్ జామ్ అయిన వెంటనే సిబ్బంది అక్కడికి వెళ్లి క్లియర్ చేస్తున్నారు.

## చేపల పెంపకంతో గ్రామ ఆదాయం పెంచడమే ధ్యేయం..

-ఎడపల్లి సర్పంచ్ మోతే నీలరాణి-సాంభయ్య
-ఎడపల్లిలో ఉపాధి హామీ పనులు ప్రారంభం..
-గ్రామస్తులకు 'చేప బుడ్డిం పండు' తయారీలో పని కల్పన



**మహదేవపూర్, జనవరి 18, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు ప్రారంభమయ్యాయి. అన్ని గ్రామాలలో కార్మికులకు ఉపాధి కల్పించేందుకు భాగంగా ఊర చెరువు వద్ద 'ఫిష్ బుడ్డిం పండు తయారీ పని' ఆదివారం వర్క్ డిమాండ్ ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో జేఈ శ్రీను, టెక్నికల్ అసిస్టెంట్ కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్ ప్రత్యక్షంగా సందర్శించి పనుల ప్రణాళిక, లేఅవుట్, కార్మికుల నిమగ్నతపై సూచనలు అందించారు. గ్రామంలో ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రతి కుటుంబానికి పని దొరికేలా జాగ్రత్తలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎడపల్లి గ్రామ సర్పంచ్ మోతే నీలరాణి-సాంబయ్య, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్మికులు హాజరయ్యారు. సర్పంచ్ మాట్లాడుతూ..మన చెరువుల్లో చేప పెంపకం పెరిగితే గ్రామ ఆదాయం కూడా పెరుగుతుందని అన్నారు. ఉపాధి హామీ ద్వారా "ఒకేసారి గ్రామాభివృద్ధి, శ్రమజీవులకు ఉపాధి కల్పించడమే లక్ష్యం"అని పేర్కొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు టీ-షర్టుల పంపిణీ..



**మహముత్తారం, జనవరి 18, ప్రభాతవార్త** గొల్లబుద్ధారం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో మహముత్తారం మండలం నర్సింగపూర్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచింది. టోర్నమెంట్‌లో నర్సింగపూర్ టీమ్ రెండవ బహుమతిని(రూ.60,116) కైవసం చేసుకుంది. ఈ విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నర్సింగపూర్ సర్పంచ్ ఎన్నం సునీత-నరేష్ క్రీడాకారులకు 20 టీ-షర్టులను అందజేశారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో దాడి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, వారికి అండగా ఉండటానికి ఈ క్రీడా దుస్తులను పంపిణీ చేసినట్లు సర్పంచ్ తెలిపారు. క్రీడలు శారీరక ధృడత్వానికే కాకుండా, యువతలో క్రమశిక్షణను పెంపొందిస్తాయని, భవిష్యత్తులో నర్సింగపూర్ క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధించాలని సర్పంచ్ ఆకాంక్షించారు. తమ ప్రతిభను గుర్తించి, ప్రోత్సాహకంగా టీ-షర్టులు అందజేసినందుకు నర్సింగపూర్ క్రికెట్ జట్టు సభ్యులు మంత్రి శ్రీధర్‌బాబుకి, సర్పంచ్ సునీత-నరేష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదలను ఆదుకున్న మహోన్నతుడు ఎన్టీఆర్

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** పేదలను ఆదుకున్న మహోన్నతుడు ఎన్టీ రామారావు అని,ఆయనకు భారతరత్న బిరుదు ప్రకటించి,గౌరవించాలని తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి మానుక ప్రవీణ్ పేర్కొన్నారు.తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మెట్పల్లి,మల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ,ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి లో టిడిపి ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అలాగే కోరుట్లలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి రఫీయొద్దీన్,పట్టణ ఉపాధ్యక్షుడు కద్గం మహాదేవ్,ఎలుగందుల శ్రీనివాస్,మెట్ పల్లి మండల నాయకులు పోరేటి రమేష్ గౌడ్,అబ్దుల్ రహీం,చందు, నరహరి,బాబురావు,మైనార్టీ నాయకురాల్లు రజియా బేగం,మిశ్రా కౌసర్,సాదిదా పర్వీత్, సుల్తాన, తదితరులు పాల్గొన్నారు.

## ఊహాగానాలకు తెరపడినట్లే.... ఖరారైన చెరువుగట్టు చైర్మన్ పదవి

నార్కెట్పల్లి, జనవరి 18 ప్రభాతవార్త



గత కొద్ది రోజులుగా జిల్లాకే తలమానికమైనటువంటి దక్షిణ కాశీగా విరా జిల్లుతున్న నార్కట్పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలోని పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పదవి కోసం ఎన్నో ఊహాగానాలు వెలువడుతున్న వేళ, స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం వాటికి తెరదించినట్లయ్యింది. కాంగ్రెస్ పార్టీకి సేవ చేసే వారికే పదవులు దక్కుతాయని, కష్టాన్ని గుర్తించి తగిన గౌరవం అందించే పార్టీ అని మరోమారు స్పష్టం చేసినట్లయ్యింది. చెరువుగట్టు గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేష్ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ఎప్పటి నుండో కృషి చేస్తున్నారని,ఆయన కృషికి తగిన గుర్తింపుగా చెరువుగట్టు దేవాలయ చైర్మన్ పదవికి ఆయనను ఎన్నుకున్నట్లు సమాచారం. నూతన చైర్మన్, పాలక మండలి సభ్యుల పేర్లు దాదాపుగా ఖరారు అయినట్లే కానీ, అధికారిక ప్రకటన కోసం అందరూ ఎదురు చూస్తున్నారు.ఏదేమైనా నూతన చైర్మన్ పాలక మండలి సభ్యులకు మండల మంతట అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ సర్పంచ్ పదవి కాంగ్రెస్ పార్టీకి దక్కేందుకు ఆయన కృషి ఎంతగానో ఉందని గ్రామ నాయకులు అన్నారు. ఆలయ చైర్మన్ పదవికి తనని ఎన్నుకున్నందుకుగాను కృతజ్ఞతగా వారాల రమేష్ ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. తనకి పదవి రావడానికి సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం, మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జిల్లా నాయకులు రేగట్టె నవీన్ రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నేతకాని కృష్ణ, గడుసు శశిధర్ రెడ్డి, మండల నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## రాజయ్య మృతిపట్ల సంతాపం

నార్కెట్పల్లి జనవరి 18 ప్రభాతవార్త



నార్కెట్పల్లి మండలం బ్రాహ్మణ వేలంలో గ్రామానికి చెందిన బొడిగె యాదయ్య తండ్రి బొడిగ రాజయ్య ఆదివారం అనారోగ్యంతో అకాల మరణం చెందారు. నార్కెట్పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య స్థానిక నాయకులతో కలిసి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళు లర్పించిన వారిలో స్థానిక సర్పంచ్ ధర్మయ్య,ఉపసర్పంచ్ సత్తయ్య, బొడిగె నరసింహ, కోమటిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పల్లె నరేందర్ రెడ్డి, బోడిగే స్వామి, బొడిగ వెంకన్న, కుక్కల వెంకన్న, సోమనబోయిన యాదయ్య, వార్డు సభ్యులు సోమనబోయిన మధు, నాగరాజు, లక్ష్మణ్, స్వామి, నవీన్ పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

**కాటారం, జనవరి 18, ప్రభాతవార్త** నేటి సమాజంలో యువత అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని, చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమని కొత్తపల్లి సర్పంచ్ కన్నీరు అరుణ-స్వామి అన్నారు. ఆదివారం గ్రామ పాలక వర్గం ఆధ్వర్యంలో స్థానిక యువతను ప్రోత్సహిస్తూ వారికి ఉచితంగా 'వాలీబాల్' కిట్‌ను అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ కన్నీరు అరుణ-స్వామి మాట్లాడుతూ..యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, శారీరక ధృడత్వం కోసం క్రీడల వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. గ్రామంలో క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతులను కల్పించేందుకు తమ పాలకవర్గం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ చిలుముల అశోక్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకుకే ఇటువంటి ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. తమను ప్రోత్సహిస్తూ వాలీబాల్ కిట్ అందజేసినందుకు గ్రామ పాలక వర్గానికి యువత ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### దైవ దర్శనానికి వెళ్లి గుండంలో పడి వివాహిత మృతి

వలిగొండ జనవరి 18 ప్రభాత వార్త :



దైవ దర్శనానికి వెళ్లి గుండెల్లో జారిపడి వివాహిత మృతి చెందిన సంఘటన మండలంలోని పులిగిల్ల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామానికి చెందిన కర్రే లాస్య సంక్రాత్రి పండుగకు తన తల్లిగారు ఊరైన పులిగిల్లకు వచ్చి ఆదివారం తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా పూజ చేయడానికి స్థానిక గుట్టపై రామలింగేశ్వర స్వామిని దర్శించు కునేందుకు వెళ్లి గుండంలో కాళ్లు కడుక్కొని చుండగా ప్రమాదవ శాత్తు గుండంలో జారిపడింది. గమనించిన స్థానికులు గుండం నుండి బయటకు తీసి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలు దర్శనానికి వెళ్లే సమయంలో తన తండ్రితో వీడియోలు తీసి ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేయగా అది చూసిన గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతురాలికి కుమారుడు కూతురు ఉన్నారు.

## అమావాస్య సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ

నార్కెట్ పల్లి జనవరి 18 ప్రభాతవార్త



దక్షిణ కాశీగా విరాజిల్లుతున్నటువంటి చెరువుగట్టు పుణ్యక్షేత్రానికి అమావాస్య సందర్భంగా తరలివచ్చే వేలాదిమంది భక్తులకు చెరువుగట్టు ఆర్చి వద్ద ఉన్న ఎల్లారెడ్డి గూడ గ్రామంలోని శ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్ర ట్రస్ట్,వృద్ధాశ్రమం వారు ప్రతి నెల అమావాస్య రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ ఉంటారు.కార్యక్రమంలో భాగంగా ఆదివారం మోని అమావాస్య సందర్భంగా తరలివచ్చిన అశేష భక్త జనులకు అన్నప్రసాద వితరణను దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు రంగ శేఖర్, మీలా సోమయ్య, దాతలు ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతుల పంపిణి

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలో గెలుపొందిన విజేతలకు శనివారం రాత్రి సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్ బహుమతులు అందచేశారు. గెలుపొందిన టీమ్ లు..విన్నర్ రెడ్డీస్ బి టీమ్,రన్నర్ రెడ్డీస్ ఏ టీమ్ లకు కప్పులు అందచేసి, శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా యువకులను ఉద్దేశించి సర్పంచ్ జగన్ గౌడ్ మాట్లాడుతూ..యువకులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని,మత్తు పదార్థాలకు,మహమ్మరీ గంజాయి లాంటి వాటికి అలవాటు పడకుండా ఉండాలని,గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డబ్బ రమేష్,కొట్టాల శ్రీను,పిడుగు మోహన్,అన్నారపు హనుమండ్లు,బోల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరణ



**మునగాల, జనవరి 18, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని తాడ్వాయి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చిపాపయ్య అంబేద్కర్ చిత్రపటాన్ని అందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పాలకవర్గం గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. గ్రామంలోని మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధి చేసే విధంగా పాటుపడాలన్నారు. అనంతరం నూతన పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు జిల్లేపల్లి సుమన్,జిల్లేపల్లి ఉషా, జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ జిల్లేపల్లి శోభన్ బాబు ,కోట నాగరాజు, మాతంగి సైదులు, అంబేద్కర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, కొండమీది సురేష్, మాతంగి ఆంజనేయులు,జిల్లేపల్లి వెంకటేష్,సోమపంగు గోపి,జిల్లేపల్లి గురుస్వామి,జిల్లేపల్లి గోపి,మొలుగూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**చిలుకూరు, జనవరి 18, ప్రభాతవార్త :**



మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు వర్ధంతిని ఆదివారం మండలంలోని తెలుగుదేశం పార్టీఘనంగా నిర్వహించింది. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రూ రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చి పేద ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా ఎన్టీఆర్ నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి..



**కోదాడ, జనవరి 18, ప్రభాత వార్త :**

మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతిని ఆదివారం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహించింది. ఉప్పగండ్ల శ్రీనివాసరావు ,ఓరుగంటి ప్రభాకర్ నాయకులతో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్ లో, మున్సిపాలిటీ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషియాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఏటుకూరి రామారావు, సీనియర్ నాయకులు గుళ్లపల్లి సురేష్, మోతే మండల పార్టీ అధ్యక్షులు కోడె వాసు, ఏటుకూరి సురేష్, కోదాడ రేవంత్ రెడ్డి, సైదయ్య గౌడ్, కొదటి గురవయ్య, గంధం రామకృష్ణ, ముంద్ర రవికుమార్, షేక్ హబీబ్, ఏడుకొండలు, బాబా షర్ఫుద్దీన్, సజ్జ రామ్మోహన్, వనపర్తి నాగేశ్వరరావు, కొత్త రాంబాబు, చావ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతిని ఆదివారం కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సేవా సమితి కమిటీ సభ్యులతో కలిసి మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పేద బడుగు బలహీన వర్గాలకు, తెలుగు ప్రజలకు వారు చేసిన సేవలను కొనియాడారు. ఎన్టీఆర్ తో పోటీ పడే వ్యక్తి చరిత్రలోనే లేరని అన్నారు. అనంతరం పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కాకతీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి వేమూరి సురేష్, కోశాధికారి పోటు రంగారావు, గంటా సత్యనారాయణ, ఎటుకూరి రామారావు, డాక్టర్ మల్లెల సుబ్బారావు, కొత్త రాంబాబు, కాకర్ల వెంకటేశ్వర్ రావు, ముంద్ర రవికుమార్ తదితరులు పాల్గున్నారు.

## అపరిచిత లింకులను క్లిక్ చేసి మోసపోవద్దు

**మునగాల ,జనవరి 18, ప్రభాతవార్త :**

అపరిచిత లింకులను క్లిక్ చేసి మోసపోవద్దని, సోషల్ మీడియా వేదికగా సాగుతున్న సైబర్ మోసాల పట్ల మునగాల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యంగా వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో ప్రచారమయ్యే అనుమానాస్పద లింకుల పట్ల ప్రజలను అప్రమత్తత అవసరం అన్నారు.గత కొద్ది రోజులుగా నాకు రూ. 5 వేలు వచ్చాయి, నేను మొదట నకిలీ అనుకున్నాను కానీ ఇటువంటి వాట్సాప్ లింకులను విప్పేసి ఖాతాలను ఖాళీ చేసుకోవద్దని ఘాటుగా హెచ్చరించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మండల ప్రజలకు ఇప్పటికే గ్రామాల వారీగా చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. సైబర్ నేరాల బరిలో ఎంతటి వారైనప్పటికీ మోసపోక తప్పదు అన్నారు. దానిపట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి తెలియని లింకులు మొబైల్లో తెరిచి చూడవద్దన్నారు. నేరాలు ఫోన్లో హ్యాకింగ్ చేస్తూ కొత్త పద్ధతిలో హ్యాకర్లు తమ డేటాను డబ్బులను కాజేస్తున్నారన్నారు. ప్రతి ఒక్క స్మార్ట్ ఫోన్ వినియోగదారులు పిల్లలకి ఇవ్వకుండా సక్రమ పద్ధతిలో వాడాలన్నారు. మండలంలోని ప్రతి ఒక్క స్కూల్లో సైబర్ నేరాలపై చైతన్య పరుస్తూ విద్యార్థులు తల్లిదండ్రులకు తెలిపే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## తారక రామారావు ఘన నివాళులు

**మునగాల ,జనవరి 18, ప్రభాతవార్త :**



మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామం లో. స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా గ్రామం లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి గజ మాలలు వేసి ఘనంగా నివాళులు. అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ తరాలు మారినా తరగని అభిమానం చూరగొన్న మహనీయుడని అన్నారు. తెలుగు జాతికి తెలుగు సంస్కృతికి తెలుగు భాషకు ఎనలేని సేవలు అందించి తెలుగు వారి ఖ్యాతి ని దశ దిశలా వ్యాపింప జేసిన మహానుభావులని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నమ్మిన సిద్ధాంతం కోసం పేదలకుకూడు గూడు గుడ్డ న అందించినారన్నారు . జననేత అని నాడు యువత కు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రాజకీయ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించినారన్నారు.గొప్ప రాజకీయ వేత్త అని ప్రతి ఒక్కరు ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్ తెలుగు దేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కేశబోయిన నాగరాజు కార్యవర్గ సభ్యులు. వీరబోయిన వీరాస్వామి. మారేపల్లి శ్రీను. కిన్నెర మనోజ్. ఎన్టీఆర్ అభిమానులు కారంగుల సైదులు. అల్లి చిన్న రామయ్య. వీరబోయిన వినోద్.అల్లి చిన్న వెంకయ్య. వీరబోయిన నారయ్య, అయినాల వాసు.పుల్లూరి ఆదినారాయణ, చిన్న.యాదగిరి,నాగరాజు, హరీష్, మనోజ్ ,సతీష్, వెంకన్న ,గిరి, రామయ్య,గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**నడిగూడెం, జనవరి 18, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం దివంగత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్ణయించారు. మండల టిడిపి అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల అభ్యున్నతికి పాటు పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.




## ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలిన సిపిఐ శ్రేణులు



**చిలుకూరు, జనవరి 18, ప్రభాతవార్త**

:ఖమ్మంలో ఆదివారం జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) 100 వసంతాల ముగింపు బహిరంగ సభకు చిలుకూరు మండలం నుండి సిపిఐ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. మండలంలోని బేతవోలు గ్రామంలో భారీగా ర్యాలీ నిర్వహించి అనంతరం సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరాయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26వ తేదీన ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై వందేళ్ల పూర్తి చేసుకుందన్నారు. పేద ప్రజల కోసం భూమి కోసం భుక్తి కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత సిపిఐ పార్టీకే ఉందన్నారు. బయలుదేరిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, తాళ్లూరి పెద్ద మల్లయ్య, షేక్ సాయిబెల్లి, వడ్డేపల్లి కోటేష్, సిలువేరు ఆంజనేయులు, బాల బోయిన రాంబాబు, దొడ్డ రమేష్ గంగాధర్ సిరాపురం శ్రీను, జిల్లా శ్రీను, సేవ దళ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్



**మునగాల, జనవరి 18, ప్రభాతవార్త**

:ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అని బరాకత్ గూడెం సర్పంచ్ చల్లా గురవయ్య అన్నారు. ఆదివారం తెలుగుదేశం ట వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఘన నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. తెలంగాణలో పార్టీ పునర్వైభవానికి శక్తి వంచన లేకుండాప్రయత్నం చేస్తామని తెలుగుదేశం పార్టీ పుట్టిన తెలంగాణలో పార్టీ జెండాను రెపరెపలాడే విధంగా కృషి చేస్తామని పలువురు వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల నాయకులు నాదెళ్ల గోపాలరావు, గోలి పూర్ణ శంకర్, గాడిపర్తి మోహన్ రావు,చలసాని మాధవరావు, వేట అశోక్, మామిడి గురునాథం ,షేక్ సైదా, కాజెల్లి ,శ్రీను ,సైదులు, కుమార్ ,రంజిత్, అశోక్ రెడ్డి , శ్రీరాములు, గురవయ్య పాల్గొన్నారు.

## వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

**నడిగూడెం, జనవరి 18, ప్రభాతవార్త**

:మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ దున్న శ్రీనివాస్ మాట్లాడుతూ రహదారులపై వాహనాలను నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. రహదారులపై ఉన్న సూచిక బోర్డులను గుర్తించాలన్నారు. అతివేగంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నందున ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించవద్దన్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ గుండు శ్రీను, మాజీ జెడ్పిటిసి బాణాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**గుర్రంపోడు, జనవరి 18, ప్రభాతవార్త**

:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో మండల టీడీపీ అధ్యక్షులు షేక్ జమీల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ జమీల్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నిరుపేదల కోసం ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను గురించి కొనియాడారు. తెలంగాణలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జయకేతనం



ఎగురవేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ షాబుద్దీన్, ఎన్టీఆర్ అభిమానులు కట్ట యాదయ్య, ఎల్లేష్, వాసుదేవ్, శంకర్ గౌడ్, పోలె రామచంద్రం, రేపాక పుల్లయ్య, షేక్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.




## యుగపురుషుడు ఎన్టీఆర్

**మోతె, జనవరి 19 ప్రభాతవార్త.**



.టిడిపి వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు యుగపురుషుడ ని మాజీ రాష్ట్ర వాణిజ్య సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి, మండల టిడిపి అధ్యక్షులు కోడే వాసుదేవరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాజకీయాల్లో సామాన్యుడికి గుర్తింపు తెచ్చిన వ్యక్తిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. అనంతరం టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి అండెం సైదులు, మండల ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు గిరిబాబు, నాయకులు చింతా రవి, గణేష్, యల్లయ్య ,వెంకన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం

**సూర్యాపేట, జనవరి 18, ప్రభాతవార్త:**

అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఈరోజు సూర్యాపేట పట్టణ పోలీసులు ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పట్టణ సిఐ వెంకటయ్య వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని, నేరమని తెలిపారు. జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తు వల్ల ఎదుటివారి కూడా ,ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ



నిబంధనలు పాటించాలని పోలీసు సూచనలను పాటించాలని అన్నారు. ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.

## తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్

**సూర్యాపేట టౌన్, జనవరి 18, ప్రభాతవార్త:**

తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఎన్టీఆర్ అభిమానులు పెద్దిరెడ్డి రాజా అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ గణేష్ చౌరస్తా వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు సినీ నటులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎంతగానో కృషి చేసిందని తెలిపారు. మొదటగా బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చిన నాయకులు ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిన చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అని



అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు షఫీ ఉల్లా, నేరెళ్ల మధు గౌడ్, సగరపు ప్రసాద్, కళ్యాణ చక్రవర్తి, కొండగడుపుల సూరయ్య, జితేందర్, బత్తుల వెంకటయ్య, ఉపేందర్, పోలోజు రామాచారి, గోపగాని గిరి గౌడ్, వెంకటనారాయణ, కృష్ణ, రాజేష్, మధు, శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చలకుర్తి వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణానికి రావాలని బుసిరెడ్డికి సర్పంచ్ అంజిరెడ్డి ఆహ్వానం

**పెద్దవూర జనవరి 18 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చలకుర్తి గ్రామంలో వీర బ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం జనవరి 29వ తేది జరుగుతున్న సంధర్భంగా ఆదివారం హైదరాబాద్ లోని పాండన్న కార్యాలయంలో చలకుర్తి సర్పంచ్ సల్లా అంజిరెడ్డి గ్రామస్తుల ఆధ్వర్యంలో బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. జనవరి 29వ తేదిన జరిగే వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణానికి హాజరవ్వాలని కోరారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో కొట్టె శ్రీను గురుస్వామి, గంగుల శ్రీను యాదవ్, కురాకుల సైదులు యాదవ్, జానపాటి శ్రీనివాస్ యాదవ్, జైజాల మల్లి, చలకుర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు వివిధ హోదాల్లో ఉద్యోగాలు సాధించడం అభినందనీయం

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 18:**



పూర్వ విద్యార్థులు వివిధ హోదాల్లో ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని నాటి ప్రిన్సిపల్స్ నిమ్మల లక్ష్మారెడ్డి, పేలపూడి బాలకృష్ణ అన్నారు. ఆదివారం హాలియాలో రామకృష్ణ డిగ్రీ కళాశాలలో 20002003 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని సంకల్పంతో ఇక్కడ కళాశాల ఏర్పాటు చేశామన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో వివిధ సామాజిక వర్గాలలో విద్యార్థులు ఉన్నతమైన ఉత్తమ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని జీవితం లో ఎదిగే కొద్ది ఒదిగి ఉండాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులుగా పని చేసిన వారితో పాటు పదిమందికి ఉపాధిని కల్పిస్తూ స్వశక్తితో ముందుకు రానిస్తున్న విద్యార్థులను వారు అభినందించి ఆశీర్వదించారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యాబోధన నేర్పిన అధ్యాపకులను పూలమాలలు, శాలువాలతో, మెమొంటలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాటి కళాశాల ప్రిన్సిపాల్ నిమ్మల లక్ష్మారెడ్డి పేలపూడి బాలకృష్ణ ఉన్నం శీను బాబు మనాది రవీందర్ ఉడుతూరి నాగిరెడ్డి అమరేందర్ విజయ్ సత్యనారాయణ సోమిరెడ్డి లతోపాటు పూర్వ విద్యార్థులు డాక్టర్ సిరిసనగండ్ల శంకర్ సైదులు జనార్దన్ రెడ్డి నాగేశ్వరరావు సరిత, జానకమ్మ, సంతోషి, వసంత సరస్వతి, అరుంధతి కల్పనా సంధ్యా, రాణి తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ గుట్టలో పులి సంచరిస్తున్నట్టు సోషల్ మీడియాలో హల్చల్



**వలిగొండ జనవరి 18 ప్రభాతవార్త:**

వలిగొండ పట్టణంలోని గుట్ట పైన పరిసర ప్రాంతాలలో పులి సంచరిస్తుందని సోషల్ మీడియాలో ఫోటోలు చక్కరలు కొడుతుండడంతో స్థానిక ఖిలానగర్ వాసులు, రైతులు, గొర్రెల, మేకల, పశువుల కాపరులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి నిజమో కాదో నిర్ధారణ చేసి భయభ్రాంతులకు గురి అవుతున్న వారికి స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుచున్నారు.

## నూతన పంపు మోటారు బిగించిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**ఆత్మకూరు (ఎం), జనవరి 18:**

మండల కేంద్రంలోని 4వ వార్డు పరిధిలో కొత్త గూడెం కాలనిలో నాగం ఇస్తారి ఇంటి ముందు ఉన్న బోరు మోటారు గత సంవత్సరం నుంచి పాడై నిరుపయోగంగా మారడంతో కాలనీవాసులు తీవ్ర నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గమనించిన ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి ృ చందర్ గౌడ్ వెంటనే స్పందించి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సొంత నిధుల నుంచి రూ.45,000 (నలభై ఐదు వేల రూపాయలు) వెచ్చించి నూతన మోటారు పంపును బిగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చూడడమే తమ ప్రథమ కర్తవ్యమనితెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజల అవసరాల మేరకు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషిచేస్తామనిఅన్నారు. ఈకార్యక్రమంలోగ్రామపంచాయతీ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## 12 వార్డుల వారీగా రిజర్వేషన్ల జాబితాను అధికారికంగా మున్సిపల్ కమిషనర్ వేణు ..ప్రకటించారు

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 18**

నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వార్డుల వారీ రిజర్వేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వేణు ఒక ప్రకటనలో ప్రకటించారు అనంతరం శనివారం ఆయన రిజర్వేషన్ల తుది జాబితాను విడుదల చేశారు, ఈ సందర్భంగా కమిషనర్ వేణు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 12 వార్డులకు సంబంధించి జనాభా ప్రాతిపదికన, నిబంధనల ప్రకారం ఎన్నికల కమిషనర్ రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు వెల్లడించారు, ఈసారి నందికొండ మున్సిపల్ ఛైర్మన్ పీఠం ఎస్సీ జనరల్ కు కేటాయించడ మైనది పేర్కొన్నారు, ప్రతి వార్డులోనూ సామాజిక సమతుల్యత దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకున్నాం అని పేర్కొన్నారు. వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలుమున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు సంబంధించి రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి 1వ వార్డు జనరల్ మహిళా, 2వ వార్డు బి.సి మహిళా, 3వ వార్డు జనరల్, జనరల్, 4వ వార్డు జనరల్ మహిళా 5వ వార్డు ఎస్.సి జనరల్ 6వ వార్డు ఎస్.టి జనరల్, 7వ వార్డు జనరల్ మహిళా, 8వ వార్డు బి.సి మహిళా, 9వ వార్డు జనరల్ జనరల్, 10వ వార్డు జనరల్ మహిళా, 11వ వార్డు బి.సి జనరల్, 12వ వార్డు ఎస్.సి మహిళా, ఈ రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు తెలిపారుఈ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని కమిషనర్ సూచించారు, రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యర్థులు ఎన్నికల సిబ్బందికి సహకరించిశాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి అని ఆయన కోరారు. అలాగే మున్సిపాలిటీ అభ్యర్థులు, నిబంధనల ప్రకారం తమ నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.




## మద్యం షాపుల సమయపాలన

# నియంత్రణ విషయంలో వెనక్కి తగ్గేదే లేదు

**ప్రజల ఆరోగ్యాలు పాడు చేయవద్దు**

**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెంచుతాం...**

**ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి**

చండూరురూరల్, జనవరి18, ప్రభాతవార్త:



ఉదయం నుండి తాగే విధానానికి స్వస్తి పలికేలా మద్యం వ్యాపారులు తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని, మునుగోడు నియోజకవర్గంలో కొనసాగుతున్న మద్యం షాపుల సమయపాలనలో మార్పు ఉండదని మరోమారు స్పష్టం చేశారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేనీ కలవడానికి వచ్చిన కొంతమంది మద్యం వ్యాపారులతో మద్యం షాపుల సమయపాలనపై, మద్యం నియంత్రణపై వెనకడుగు వేయబోమని తెలిపారు. మీ వ్యాపారాల కోసం ప్రజల ఆరోగ్యాలు పాడుచేయొద్దని, ఉదయం నుండి మద్యం తాగే విధానానికి స్వస్తి పలికేలా మద్యం వ్యాపారులు తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపుల విషయంలో తాను తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే వైన్ షాపులు తెరుచుకోవాలని 6 గంటల తర్వాతే పర్మిట్ రూముల్లో అనుమతి ఉండాలని అన్నారు. అవసరమైతే నియోజకవర్గంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ఇంకా పెంచుతామని, ఉదయమంతా పనిచేసుకొని సాయంత్రంపూటకు మాత్రమే వెసులుబాటు మార్పు తీసుకొస్తున్నామన్నారు. మద్యం విషయంలో తాము తీసుకొస్తున్న ఈ మార్పుకు ఇతర నియోజకవర్గాల నుండి మంచి స్పందన వస్తుందని, ఫోన్ ద్వారా తెలిపారని అన్నారు. మద్యం విచ్చలవిడిగా లభ్యం అవ్వడంవల్ల పనులు మానేసుకొని అదేపనిగా తాగుతూ చనిపోతున్న వాళ్ళ సంఖ్య పెరుగుతుందని, యువత మద్యానికి బానిసై పెడదొవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత ఆలోచనలు మద్యం వైపు నుండి తమ వ్యక్తిగత అభివృద్ధివైపు మళ్లిస్తూ గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణ నెలకొల్పడానికే ఈ ప్రయత్నం అన్నారు. ఎట్టి పరిస్థితులలో మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపుల సమయపాలనలోనూ, మద్యం నియంత్రణ విషయంలోనూ రాజీ పడే ప్రసక్తే లేదని అన్నారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం

కొండమల్లేపల్లి, జనవరి18, ప్రభాతవార్త:

విశ్వ గురువుగా విలసిల్లిన మాన్యురాలు, జగన్మాత అవతార స్వరూపిణి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 20వ తేదీన స్థానిక శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ చక్రవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వివిద పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తెలిపారు. 20వ తేదీ మంగళవారం మండపారాధన, గణపతి పూజ, మూలవిరాట్‌కు పంచామృతములతో అభిషేకం, లలితాపారాయణం, మూల మంత్ర హోమం, అగ్నిగుండ ప్రవేశం, పూర్ణాహుతి, సామూహిక కుంకుమార్చన ,అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## అప్పుల భారంతో యువ రైతు ఆత్మహత్య

మర్రిగూడ /గట్టుప్పల్ / ప్రభాత వార్త + జనవరి 18



వ్యవసాయ పెట్టుబడులు, అప్పుల భారంతో ఓ యువ రైతు ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన గట్టుపల్ మండలం వెల్మకన్నె గ్రామ పరిధిలోని కాశవారి గూడెంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన షేక్ లతీఫ్ (26), తండ్రి హుస్సేన్. వృత్తి వ్యవసాయ కూలీ. ఈ ఏడాది జీవనోపాధి కోసం ఆరు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పత్తి పంట సాగు చేశాడు. సాగుకు కావలసిన పెట్టుబడి కోసం అప్పులు చేయగా, పంట ఆశించిన విధంగా దిగుబడి ఇవ్వలేదు. దీంతో అప్పులకు వడ్డీలు పెరిగి, తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యాడు. అప్పుల బాధ భరించలేక ఈ నెల మంగళవారం నాడు ఇంటి వద్ద గ్రీన్‌టాప్ అనే పురుగుల మందును తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స కోసం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున 2.12 గంటలకు మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు గట్టుపల్ ఎస్సై సంజీవరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

## వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన చామలపల్లి సర్పంచ్

చండూరు రూరల్, జనవరి18, ప్రభాతవార్త:

వార్త తెలుగు జాతీయ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండలంలో గల చామలపల్లి సర్పంచ్ ముదిగొండ రామాంజనేయులు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో వార్తాపత్రికల ప్రాముఖ్యం ఎంతో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చామలపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నా రాజీనామా ఫలితమే చండూరులో అభివృద్ధి పనులు...

**• అభివృద్ధికే నా మొదటి ప్రాధాన్యత**

**నన్ను గెలిపించిన ప్రజల అభివృద్ధికోసం ఎక్కడివరకైనా వెళ్తా**

**అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**





చండూరు, జనవరి18, ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో 30 కోట్ల వ్యయంతో నిర్మించిన మెయిన్ రోడ్డు( సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు) అభివృద్ధి పనులతోపాటు సెంట్రల్ లైటింగ్‌ను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న తరుణం వచ్చిందని, నా రాజీనామా వల్లే అభివృద్ధి జరుగుతున్నాయని, మునుగోడు ప్రజలు తనపై నమ్మకంతో గెలిపించారని, పదవి లో ఉండి కొట్లాడితే అభివృద్ధికి నిధులు ఇవ్వలేదు, ఒక్క రాజీనామాతో గతప్రభుత్వం మునుగోడు ప్రజల కాళ్ళ దగ్గరకి వచ్చిందన్నారు. 2018 ఎన్నికల్లో మొదటసారి నన్ను అసెంబ్లీ పంపించినప్పటి నుండి మునుగోడు ప్రజల అభివృద్ధి కోసం పాటు పడుతున్నామన్నారు. ఇక్కడి ప్రజలతో నాకు అవినాబావ సంబందం వుందని అన్నారు.. చండూరు చరిత్రలో నిలిచిపోయే రోడ్డు ఇది అని, 100 పడకల అస్సుపత్రి కట్టిస్తామని హామీ ఇచ్చారు. చండూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి ఇంకా చేయాల్సి వుందని, మూడు సంవత్సరాల కాలంలో. చేయాల్సిన అభివృద్ధి పై దృష్టి సారించి. హైదరాబాద్ తరహాలో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని అన్నారు. కాంట్రాక్టర్ బిల్లులు ఇచ్చేందుకు డబ్బులు లేవు, మునుగోడుకు బిల్లులు ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి చెప్పానని, నాకు పదవి మీద వ్యామోహం లేదు, ఈ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని పేర్కొన్నారు.. మూడేళ్ళ సమయంలో మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కోడి గిరిబాబు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కలిమికొండ జనార్ధన్, భూతరాజు దశరథ, నల్లగంటి మల్లేశం, గండూరి జనార్ధన్, భీమనపల్లి శేఖర్, కల్లెట్ల మారయ్య, కారింగు రామ్మూర్తి వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్‌పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన సర్పంచ్ గాలెంక రాంబాబు



చండూరు, జనవరి18, ప్రభాతవార్త:

వార్త తెలుగు జాతీయ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పడమటి తాళ్ల గ్రామ సర్పంచ్ గాలెంక రాంబాబు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పత్రికల ప్రాముఖ్యత ఎంతో ఉందని అన్నారు.

## వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన సర్పంచ్ జాల వెంకన్న యాదవ్



చండూరురూరల్, జనవరి18, ప్రభాతవార్త:

వార్త తెలుగు జాతీయ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను చండూరు మండలంలో గల చొప్పరి వారిగూడెం గ్రామ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చొప్పరి వారి గూడెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి వర్ధంతి వేడుకలు



చండూరు, జనవరి18, ప్రభాతవార్త:

నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను చండూరు మున్సిపాలిటీలోని కస్తాల ఎక్స్‌రోడ్ వద్దగల ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్బున బోయిన అంజయ్య యాదవ్, భువనగిరి పార్లమెంటు తెలుగుదేశం నాయకులు మహమ్మద్ షరీఫ్, చండూరు మున్సిపల్ టిడిపి నాయకులు గంట అంజయ్య, ఎర్ర జెల్ల లింగయ్య, బొమ్మగాని కృష్ణయ్య, సాయం రాములు, సాయం కనకయ్య, సోము అంజి, తదితర లు పాల్గొన్నారు.

## ఆశావాహుల్లో నిరాశ తెచ్చిన రిజర్వేషన్లు

**చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త**

మున్సిపల్ పీఠాన్ని అధిరోహించాలన్న ఆశావాహుల ఆశలపై రిజర్వేషన్లు నీళ్లు చల్లింది. రొటేషన్ పద్ధతిలో భాగంగా మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని ఈసారి జనరల్ మహిళకు కేటాయించారు. దీంతో చైర్మన్ పీఠాన్ని అధిరోహించాలనుకున్న ఆశావాహులు నిరశపడ్డారు. ఇప్పుడు తమ తమ అర్ధాంగులను పీఠంపై కూర్చో పెట్టాలన్న ఆలోచనలతో పావులు కదుపుతున్నారు. మున్సిపాలిటీలోని 12 వార్డులకు గాను ఆరు వార్డులను మహిళలకు రిజర్వేషన్ చేశారు. రెండవ వార్డ్ బీసీ మహిళ, మూడవ వార్డు ఎస్సీ మహిళ, 5, 7, 11 లతో పాటు 12 వ వార్డు లను జనరల్ మహిళ కు కేటా యించారు. ఈ ఆరు స్థానాలలో గెలిచిన అభ్యర్థులే మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకోబడతారు. కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ పదవి కోసం నాయకులలో పోటీ తీవ్రంగా ఉన్నది. ఏం ఎల్ ఏ , అధిష్టానం ఆశీస్సులు తమకే ఉన్నాయని పలువురు నాయకులు చెప్పుకుంటున్నారు. కౌన్సిలర్లుగా




వివిధ వార్డులో పోటీ చేయడానికి వార్డులలోని కాంగ్రెస్ , బి ఆర్ స్, బిజెపి ముఖ్య నాయకులు ఇప్పటికే వార్డులలో ప్రచారం చేసుకుంటున్నారు. తమకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరుతున్నారు. ఎవరికి వారే తమకే కౌన్సిలర్ గా అవకాశం ఇస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారు. అందుకోసం తమ యొక్క సకల శక్తి యుక్తులను ధారపోస్తూ పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంలో తలమునకలై ఉన్నారు.




## జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు నల్గొండ జిల్లా క్రీడాకారులు

**చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త**




వికారాబాద్ జిల్లా తాండూరులో సెయింట్ మార్క్స్ పాఠశాలలో తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఐదవ జాతీయస్థాయి సౌత్ జోన్ షూటింగ్ బాల్ సెలక్షన్ లో నల్గొండ జిల్లా కు చెందిన నలుగురు క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులలో సీనియర్ విభాగంలో మండలంలోని ఉరుమల గ్రామానికి చెందిన గంగపురం రాము, పట్టణానికి చెందిన ఎలుగు చంద్రశేఖర్, జూనియర్ విభాగంలో నార్కట్పల్లి కి చెందిన ఎస్.కె నాగూర్ వల్లి, సబ్ జూనియర్ విభాగంలో పట్టణానికి చెందిన గాదగగోని నాగరాజు షూటింగ్ బాల్ క్రీడలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో జరగబోయే జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో వీరు పాల్గొననున్నారు. ఎంపికైన క్రీడాకారులను తాండూర్ డిఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగళంపల్లి శ్రీనివాసులు, కార్యదర్శి ఐలయ్య, వికారాబాద్ షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాము, సెక్రటరీ ఎం రాములు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త**



స్థానిక శివాలయ కమిటీ చైర్మన్ రంగా వెంకటేశ్వర్లు తల్లిగారు వెంకమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, ఆగు అశోక్, వేలుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## డిండిని నాగర్ కర్నూల్ జిల్లాలో కలపాలి

### కార్యాచరణ పోరాటానికి సిద్ధం

**డిండి, జనవరి 18, ప్రభాతవార్త,** డిండి మండలాన్ని నాగర్ కర్నూలు జిల్లాలో కలపాలంటే పలువురు అభిప్రాయపడ్డారు. ఈమేరకు డిండి మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ నల్లగంతుల రవి అధ్యక్షతన జిల్లాల పునర్వ్యవస్థీకరణలో డిండి భవిష్యత్తు అనే అంశంపై స్థానిక ఈ.జే ఫంక్షన్ హాలులో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో భాగంగా గ్రామపెద్దలు కులమతాలకు, పార్టీలకతీతంగా విచ్చేసి వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలు అందరూ కలిసి ఒక జే.ఏ.సి ని ఏర్పాటు చేసుకుని తద్వారా కార్యచరణ అనేది ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. డిండి గ్రామానికి 100 కిలోమీటర్ల దూరం ఉన్న నల్గొండ జిల్లా నుండి దగ్గర్లో ఉండే నాగర్ కర్నూల్ జిల్లాలో విలీనం



అయ్యేందుకు అందరం ఏకతాటిపై నిలవాలని నిర్ణయించుకున్నారు. దీనికోసం ఉద్యమం సైతం చేయడానికి గ్రామ ప్రజలు సిద్ధంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిండి సర్పంచ్ నల్లగంతుల రవి, ఉపసర్పంచ్ కౌసర్ రషీద్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ప్రసాదం వితరణ

**చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త**



ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు శబరిమల అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని స్థానిక కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అందచేశారు. ఆలయ పూజారి గోవిందు, మిశ్రా, పోలా భాస్కర్, హరీష్ రెడ్డి, లింగస్వామి, నరసింహ, కృష్ణ, మహేష్, వెంకన్న ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త**



మున్సిపాలిటీలోని రెండవ వార్డుకు చెందిన కళ్లెం రామలింగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బిఆర్ఎస్ నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య 5000 రూపాయలు, మాజీ జడ్పీటీసీ చేపూరి రవీందర్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆగు అశోక్ యాదవ్, రావుల వెంకన్న, బొల్లురి సైదులు, ఎండి గౌస్, ఖమ్మంపాటి సతీష్, ఆగు తరుణ్ తదితరులున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలిపించాలి

**చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త**



రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు ఐదో వార్డులో ఇంటింటికి ప్రచారం చేపట్టారు. బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు మోసపోతూనే ఉన్నారని, కేంద్రం మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నిధులను దారిమళ్లిస్తుందని విమర్శించారు. ఈడుదుల మల్లేష్, గుండాల నరేష్ గౌడ్, మాస శ్రీనివాస్, కంబాలపల్లి సతీష్, పల్లె వెంకన్న గౌడ్, కూరెళ్ళ శ్రీనివాస్, జయరపు రామకృష్ణ, నీలం మధు, నరేష్, పాల రవి వర్మ, బెల్లి నరేష్, కన్నబోయిన మురళి తదితరులు ఉన్నారు.

## కాలమానిని ఆవిష్కరణ

**నార్కెట్ పల్లి, జనవరి 18, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం( టి ఆర్ కె ఎస్ ) నల్గొండ జిల్లా క్యాలెండర్ ను నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం ఆవిష్కరించారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్లగొండ జిల్లా కన్వీనర్ రాధార బిక్షపతి జిల్లా కో కన్వీనర్ గంగాధర వెంకటేశ్వర్లు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సంగం కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే వేముల వీరేశం కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి క్యాలెండర్ను ఆవిష్కరింపజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరి జీవితాలలో కూడా వెలుగులు నింపాలని కోరుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రాధారపు భిక్షపతి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి నిమ్మనగోటి వెంకన్న, నార్కట్పల్లి మండల శాఖ అధ్యక్షులు మిడిదొడ్డి రాజు, కోశాధికారి బొడ్డుపల్లి శంకర్ ,మండల కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వినోద్, మిడిదొడ్డి నాగరాజు, మిడిదొడ్డి మల్లేష్ ,నిమ్మనగోటి ప్రదీప్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**నార్కెట్పల్లి,జనవరి 18 ప్రభాతవార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంటు కార్యదర్శి లింగాల యాదయ్య, మాజీ పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చింత లక్ష్మణ్, స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చింతరాజు, జిల్లా నాయకులు చెన్నారపు సత్తయ్య,బొబ్బలి మల్లేష్ తదితరులు ఉన్నారు.

## శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన మహాఅన్నదానం

**మేళ్ళచెరువు జనవరి 17 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీగోధాభూనీళ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయములో శనివారం ధనుర్మాస ఉత్సవ ముగింపు కార్యక్రమాలలో భాగంగా భారీ స్థాయిలో మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. శనివారం సంధర్భముగా సహస్రనా మార్చనలు, పల్లకీసేవలు ఘనంగా జరిగాయి. శ్రీనగర్ కాలనీలో వేంచేసి యున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయములో అభిషేకములు, కుంకు మార్చనలు, విష్ణు సహస్రనామ పారయాణములు, దైవనామస్మరణ భజనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో దాతలు, అర్చకులు, ధర్మకర్తలు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి ఎన్టీఆర్

### అలింగాపురంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



**పాలకవీడు, జనవరి 18, ప్రభాతవార్త** పేదవాని గుండె చప్పుడు ఎన్టీఆర్ అని ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు పని చేయాలని పలువురు టిడిపి నాయకులు పిలుపు నిచ్చారు. ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా పాలకీడు మండలం అలింగాపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలేవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం పలువురు నాయకులు మాట్లాడి ఎన్టీఆర్ కీర్తి ప్రతిష్టలను కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతనే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వెనుకబడిన తరగతుల వారికి ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల నాయకులు దేరంగుల సైదులు, బండ్ల కృష్ణారెడ్డి, ధారగాని కాశయ్య, మట్టపల్లి సైదులు కట్ల శ్రీనివాసరావు, ,సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వరరావు, కర్నాటి కోటేశ్వరరావు, , పోతురాజు కనకయ్య పోతురాజు మంగయ్య కర్నాటి నరసింహారావు, పగడాల సైదులు, నామ రాఘవయ్య, పగడాల కృష్ణయ్య, చెవుల రమేష్, జె వేణు,తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో 350 మందికి అన్నదానం

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 18,ప్రభాత వార్త:**



హుజూర్ నగర్ పట్టణం లోని వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్ లెజెండ్ ల ఆధ్వర్యం అమావాస్య ను పురస్కరించుకొని 350 మంది పేదల కు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జెడ్ సి కరాలపాటి పాపారావు, అధ్యక్షుడు వీరవెల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు, కోశాధికారి క్నాళగి నరసింహారావు వాసవి వనిత క్లబ్ లెజెండ్ జెడ్ సి పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, వాసవి అధ్యక్షులు పెనుగొండ రాజ్యలక్ష్మి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి వెచ్చ శ్యామల మాధ వ్ కోశాధికారి ఆరేటి వెంకటలక్ష్మి ఆర్ ఎస్ ఉప్పల రామ నరేష్, అనంతరాములు పేరూరి అశోక్, ఓరుగంటి నాగేశ్వరరావు, దాసా నాగే శ్వరరావు, పెంద్యాల నాని స్వామి అత్తులూరి నరసింహారా వు, మురళి, వరగాని శ్రీనివాస రావు ప్రవీణ్ శ్రీనివాసరావు, కోటే శ్వరావు ఉప్పాల సత్యనారాయ ణ కామిశెట్టి శేఖర్, గెల్లా కొండల రావు, చంద్రశేఖర్, బచ్చు రామా రావు, బూరుగు శ్రీని వాసరావు, పారేపల్లి సత్య నారాయణ,చిల్లం చర్ల గీత ఆనంద్,విశ్వనాధుల శ్రీనివాసరావు, బొగ్గవరపు రాధ చేపూరి నరసింహారావు పురుషో త్తం, రాజేశ్వరి, తిపిరిశెట్టి ప్రవళిక హరీష్, దామర అనంతలక్ష్మి త మ్మన సుజాత గుడిపాటి రాధిక, భూపతి వరలక్ష్మి, స్రవంతి, పావ ని బోనాల అరుణ మోనిక తదిత రులు పాల్గొన్నారు

## గరిడేపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**గరిడేపల్లి, జనవరి 18, ప్రభాతవార్త :**

గరిడేపల్లి మండలంలో ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతిని మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కీసర నాగయ్య ఆధ్వర్యంలో కల్మలచెరువు సర్కిల్లో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దీంతోపాటు మండలంలోని కల్మలచెరువు, కీతవారిగూడెం గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ ను తెలుగు రాష్ట్రాల ప్రజలు గుండెల్లో పదిలంగా దాచుకున్నారని, ఆయన ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో రెండు రూపాయల కిలో బియ్యం, మండల వ్యవస్థ రూపొందించిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కీసర నాగయ్య మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోయాయని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తిగా తెలుగు ప్రజలు ఆయనను గుర్తు పెట్టుకున్నారని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్క



తెలుగుదేశం పార్టీ కార్యకర్త, నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పాతకోటి లింగారెడ్డి, షేక్ మస్తాన్ పిట్ట బాబు, పశ్య సీతారాం రెడ్డి జాలా నాగేశ్వరరావు, పాండు, మట్టయ్య, కల్మలచెరువు గ్రామంలో గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను, మాజీ ఎంపిటిసి గుత్తికొండ వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ కుక్కునూరు అంజయ్య, చంద్రశేఖర్, నలబోలు వెంకటరెడ్డి, గుండెబోయిన సైదులు, ఎల్గూరి సత్యనారాయణ రెడ్డి, బొల్లగాని అంజి, వడ్డేపల్లి సైదులు, హుస్సేన్, దస్తగిరి, పుల్లయ్య, ముత్తయ్య, కీతవారిగూడెంలో కొమ్మరాజు అంజి, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 18, ప్రభాతవార్త:**



మాజీ ముఖ్యమంత్రి సినీ నటు డు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సంద ర్భంగా ఆదివారం హుజూర్ నగ ర్ పట్టణంలోని టౌన్ హాల్ లో ఉన్న ఎన్టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి టీడీపీ ఒక వర్గం నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం రాష్ట్ర యూత్ నా యకులు షేక్ అలీ, గార్లపాటి శ్రీనివాస్ మఠంపల్లి మండల అధ్యక్షులు రావిరాల లింగయ్య హుజూర్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు అంజయ్య, అంజి, కొత్తపల్లి వెంకట్. వీరబాబు నారా యణ తదితరులు పాల్గొన్నారు

## మద్యం మత్తుతో వాహనాలు నడిపే వారిపై తనిఖీలు నిర్వహిస్తాం

**ఎస్సై కోటేష్**



**పాలకవీడు జనవరి 18, ప్రభాతవార్త** అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్య క్రమాలలో భాగంగా ఈరోజు పాలకవీడు పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఎస్ఐ కోటేష్ వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని, నేరమని తెలిపారు. జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తు వల్ల ఎదుటివారి కూడా ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పోలీసు సూచనలను పాటించాలని అన్నారు. నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.

## మృతుడికి సంతాపం

**నార్కెట్పల్లి జనవరి 18 ప్రభాతవార్త**

నార్కెట్పల్లి మండలంలోని బ్రాహ్మణవెల్లంల గ్రామానికి చెందిన బొడిగె రాజయ్య అనారోగ్య కారణంగా మరణించారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మాజీ ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య ఆయన మృతదేహానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఎల్లవేళల అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా బానోతు భాస్కర్ నాయక్

**మఠంపల్లి జనవరి 18 ప్రభాతవార్త .**



మఠంపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా జామ్లు తండ సర్పంచ్ బానోతు భాస్కర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మఠంపల్లి మండలం లోని 20 గ్రామ పంచాయతీల సర్పంచులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని ఎన్నిక ఏకగ్రీవమయ్యేల కృషి చేశారు బానోతు భాస్కర్ ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా తనను ఎంపిక చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తన ఎన్నిక సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత

**చింతలపాలెం ( ప్రభాత వార్త) డిసెంబర్ 18:**



అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరు హాస్పిటల్ లో చికిత్స పొందు తున్న చింత్రియాల గ్రామానికి చెందిన భూమా గోపి అనే యువకుడిని ఆసుపత్రికి వెళ్లి పరమర్శించి గ్రామ సర్పంచ్ సకినాల తిరుపతి రావు, కొంత మంది కలిసి వైద్య సహాయానికి 20 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరికే సమస్య వచ్చిన సహాయం చేయడంలో ముందుంటానని తెలిపారు. అదే విధంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సుబ్బారెడ్డి, సైదుస్సేన్, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలిన సిపిఐ నాయకులు

**రామన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతోత్సవాల ముగింపు సందర్భంగా ఖమ్మం జిల్లాలో నిర్వహించే బహిరంగ సభకు ఆదివారం సిపిఐ శ్రేణులు ఆ పార్టీ మండల కార్యదర్శి నరసింహ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ పోరాడే వానిదే ఎర్రజెండా అని, ప్రజా సమస్యలను తీర్చడంలో ముందుండే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. సభకు బయలుదేరిన వారిలో పార్టీ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి కళ్లెం రామచంద్రు, పట్టణ కార్యదర్శి మండల అధ్యక్షులు శివరాత్రి సమ్మయ్య, రైతు సంఘం అధ్యక్షులు ఊటుకూరు కృష్ణ ఏ నూతుల రమేష్, గంగాపురం యాదయ్య, గంగాపురం



వెంకటయ్య, వీరమల ముత్తయ్య ,సుదర్శన్, శంకర్, సదానందం, కాడయ్య, అంజయ్య, నరసింహ చారి, పెండేం రవి, అందే పాండు, కళ్లెం యాదగిరి, గౌరిగె శంకరయ్య, ఎర్ర బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీకి భారీ ఏర్పాట్లు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త)**

:రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కోటి మంది మహిళలను ఆర్థికంగా స్వావలంబన సాధించేలా కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పట్టణ ప్రాంత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు తెలిపారు.ఆదివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, మెప్మా సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 19 20 జనవరి 19,20 తేదీలలో అన్ని మున్సిపాలిటీలలో స్థానిక ఎమ్మెల్యేల చేతుల మీదుగా మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు.2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు వడ్డీ లేని రుణాల కింద ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 375 సంఘాలకు రూ. 78.87 లక్షలు, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 1,170 సంఘాలకు రూ.2.99 కోట్లు,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 591 సంఘాలకు రూ.1.28 కోట్లు,మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో 318 సంఘాలకు రూ.61.33 లక్షలు,పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో



528 సంఘాలకు రూ.1.11 కోట్లు,యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో 344 సంఘాలకు రూ.98.23 లక్షలు,2025-26 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాల కిందఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 179 సంఘాలకు రూ.15.29 కోట్లుభువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 334 సంఘాలకు రూ.43.81 కోట్లుచౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 314 సంఘాలకు రూ.30.58 కోట్లుమోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో 106 సంఘాలకు రూ.10.48 కోట్లుపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 206 సంఘాలకు రూ.17.93 కోట్లుయాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో 87 సంఘాలకు రూ.12.73 కోట్ల చొప్పున మంజూరైనట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు రామలింగం, అంజన్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్, వెంకట్రామ్ రెడ్డి, లింగస్వామి తదితరులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు కొండమడుగు గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమానులు వేసి నివాళులు అర్పించారు. బీబీనగర్, జియా పల్లి గ్రామాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ కార్యదర్శి మన్నే సంజీవరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణజన్ముడు అని పేదల పెన్నిధి అని కొనియాడారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టారని, తరతరాల చరిత్రను ఎన్టీఆర్ తిరగరాశారని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కార్యదర్శి సురకంటి జంగారెడ్డి, మండల నాయకులు భాస్కర్ రెడ్డి, రామస్వామి, మోటి వీరేష్, రాజేశ్వర్, బాలు, సహదేవ, నరసింహ్మ తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన శ్యామ్ గౌడ్

**బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త:**



మండలంలోని లక్ష్మి దేవిగూడెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి క్రీడాపోటీలు ప్రజలలో స్నేహపూర్వక వాతావరణం పెంపొందిస్తుంది అని అన్నారు. యువత క్రీడలపై మక్కువ పెంపొందించుకొని క్రీడానైపుణ్యం సాదించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధర్మ బస్వా రెడ్డి, నాయకులు కొమ్మిడి ఇంద్రా రెడ్డి, లక్ష్మి దేవిగూడెం సర్పంచ్ కొక్కలగొండ భాను సుధాకర్, ఉపసర్పంచ్ జిల్లాల మహిపాల్ రెడ్డి, పల్ల భాస్కర్ రెడ్డి నోముల ప్రభాకర్ రెడ్డి, నోముల మధుసూదన్ రెడ్డి, నోముల సుధాకర్ రెడ్డి, నోముల ఎల్లా రెడ్డి, గూడూరు బాల్ రెడ్డి, గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు దొడ్డి మహేష్, నర్సింహ యాదవ్ , మీరాల తెజేందర్, జిల్కపల్లి రవీందర్, నిర్వాహకులు నోముల ప్రసాద్ రెడ్డి, గుర్రం నవీన్ రెడ్డి, పల్ల ప్రభాకర్ రెడ్డి, జిల్కపల్లి ప్రశాంత్ గ్రామ యువత పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్**

**బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త:**

మండలంలోని రాఘవాపూర్ ప్రీమియర్ లీగ్6 క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ ఉపసర్పంచ్ సిలివేరు కవిత మహేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గ్రామాలలో యువత అందరు కుల మతాలకు అతీతంగా వయస్సుతో సంబంధం లేకుండా కలిసి కట్టుగా క్రీడా పోటీలు నిర్వహించడం వలన వారిలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటు అవుతుంది అని అన్నారు. యువత ఇలాంటి క్రీడల్లో పాల్గొనడం వలన గ్రామ స్థాయి నుండి క్రీడలల్లో రాణించి మంచి భవిష్యత్తు పొందుతారని చెప్పారు. యువతకు క్రీడలల్లో రానిస్తే ఉద్యోగావకాశాలు దొరుకుతాయి అని అన్నారు. క్రీడల వలన మంచి ఆరోగ్యం, మంచి శారీరక ధ్రుడుత్వం వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, తౌర్పూనూరి రవి గౌడ్, న్యాలపట్ల అజయ్ గౌడ్, బుయ్య పాండు గౌడ్ , జక్కి నగేష్ , రక్తని పూర్ణిమ కుమార్, గ్రామ పెద్దలు, నిర్వాహకులు యువత పాల్గొన్నారు.






## బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

**రామన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త**



విశ్వవిఖ్యాత నటసార్వభౌముడైన ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని టిడిపి మండల నాయకులు ఫజల్ ,బత్తుల సత్తయ్య తెలిపారు. ఆదివారం స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఉన్న స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యలు లభించాయని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ, వెనుకబడిన వర్గాల వారికి రాజకీయాలలో అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోచబోయిన మల్లేశం, ఉప్పల ప్రభాకర్ ,ఉప్పల సత్యనారాయణ ,గజ్జి వీరయ్య, కట్ట మహేందర్ రెడ్డి, ఎండి సుయాన్ ,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన వారు ఖర్చులు వివరాలు ఇవ్వాలి

**బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త**

:గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనవారు, గెలిచినవారు, ఓడినవారు అందరూ 22 జనవరి 2026 వరకు ఎన్నికల ఖర్చుల వివరాలు సంబంధించిన నమూనాలో కొత్తగా ఓపెన్ చేసిన అకౌంటు స్టేట్మెంట్ తో పాటు బిల్లులు మండల పరిషత్ కార్యాలయంలో కానీ మీ పంచాయతీ కార్యదర్శి కానీ చేయాలని ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గడువు లోపు ఇవ్వకపోతే గెలిచినవారిని రాష్ట్ర ఎన్నికల సంఘం వారు అనర్హులను చేసి పదవులను రద్దు చేస్తుంది, అలాగే ఓడినవారిని 3 సంవత్సరాల పైబడి ఎలాంటి ఎన్నికల్లో పాల్గొనకుండా ఉత్తర్వులు ఇస్తుందని తెలిపారు. జనవరి 22 తేదీ వరకు అందరూ ఎన్నికల ఖర్చుల వివరాలు ఇంకా ఇవ్వని వారు ఇవ్వాలి అని కోరారు.

## సర్పంచును సన్మానించిన ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు

**రామన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త**



మండలంలోని నీర్నంల సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్ ను ఆదివారం గ్రామానికి చెందిన ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గంగుల సోమేశ్వర్ రెడ్డి, నోముల యాదగిరి లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తమ సహాయ సహకారాలు నిరంతరం ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుర్వి శ్రీనివాస్ తిరుగుడు మల్లికార్జున్ నోముల నరసింహ, గంగుల రామ్ రెడ్డి, నాగాటి సోములు ,నాగటి స్వామి, నోముల రాజశేఖర్, ముత్యాల మధు, ముత్యాల నవ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహా నాయకుడు ఎన్టీఆర్

మిర్యాలగూడ, జనవరి 18 ప్రభాతవార్త



కథానాయకుడిగా, మహానాయకుడిగా తెలుగు ప్రజల గుండెల్లో చెరగని స్థానం సొంతం చేసుకున్న మహనీయుడు నందమూరి తారక రామారావు అని మాజీ జడ్పి చైర్మన్ సిడి.రవికుమార్ అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతి పురస్కరించుకొని బస్టాండ్ ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థతో కలిసి పూల మాలలు



వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగు దేశం పార్టీ స్థాపించి తెలుగువారి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అనంతరం జ్యోతి ఆసుపత్రిలో నల్లమోతు సిద్దార్థ రక్తదానం చేసి రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, జేర్రిపోతుల రాములు గౌడ్, పరిమి రామావతారం, వింజం శ్రీధర్, సాదినేని శ్రీనివాసరావు,కూనల గోపాల కృష్ణ, తిరందాస్ విష్ణు, బి ఆర్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్ తోపాటు గంగాధర్, హరిబాబు, రమేష్ బాబు, తిరుమల పాలు సురేష్, పాతూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సేవకులను గెలిపించాలి

మిర్యాలగూడ,జనవరి 18 ప్రభాతవార్త

మున్సిపల్ ఎన్నికల్లో నిరంతరం ప్రజల కోసం పనిచేసే నిజాయితీ గల ప్రజా సేవకులను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలోరంగారెడ్డి మాట్లాడుతూమున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వాటి పరిష్కారం బాధ్యతగా పనిచేసే నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు పెట్టి డబ్బు, మద్యంతో మభ్యపెట్టి ప్రజలను మరిచిపోతారని, అలాంటి వారి పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కేవలం మిర్యాలగూడలో దరఖాస్తులను స్వీకరించి మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల విషయంలో లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ రెండు సంవత్సరాలుగా



పంపిణి చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సమగ్రంగా విచారణ జరిపి ఓటరు జాబితాను సవరించి పారదర్శకంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని కోరారు. బలం ఉన్న అన్ని చోట సీపీఎం పార్టీ పోటీ చేస్తుందన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, రాంచంద్రు, సాంబానాయక్, సత్యనారాయణరావు, శ్రీను, వాడపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న పోలీసులు

మిర్యాలగూడ, జనవరి 18. ప్రభాతవార్త:.

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ అండదండలతో పోలీసులు బీఆరెస్ కార్యకర్తలు, నాయకులను అక్రమ కేసులతో బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం నిడమనూరు మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఉన్నం విజయభాస్కర్ స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్, బీఆరెస్ రాష్ట్ర యువజన నాయకులు నల్లమోతు సిద్దార్థ తో పరామర్శించారు. ఈ సందర్భంగా వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ అధిక రక్తపోటుతో బాధపడుతున్న ఉన్నం విజయభాస్కర్ ని సామాజిక మాధ్యమాలలో స్థానిక ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నాయకుల పై సామాజిక మాధ్యమంలో అసత్య ప్రచారాలు చేస్తున్నారనే కారణంతో నిడమనూరు ఎస్ఐ అతనిని ఆ కారణంగా స్టేషన్ కు పిలిపించి గత కొన్ని రోజులుగా వేధిస్తున్నారని కారణంతో అతని పోలీస్ స్టేషన్ ముందు క్రిమిసంహారకమందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారన్నారు. వెంటనే కుటుంబ సభ్యులు స్పందించి మిర్యాలగూడ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించి అసలు



ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అవసరమైతే మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలిస్తామన్నారు. అక్రమాలను ప్రశ్నించిన అధికార పార్టీ నాయకులు వాటిని జీర్ణించుకోలేక ఇలాంటి కేసులు లేకున్నా వారిని పోలీస్ స్టేషన్ పిలిపించి పోలీసులను అడ్డం పెట్టుకొని అధికార బలంతో అమాయకులపై జులుం చేయడం గర్హనీయమన్నారు. ఇలాంటి పరిస్థితులు మరల పునరావృతం అయితే బీఆరెస్ ప్రజా ఉద్యమాలు చేయక తప్పదన్నారు. వారి వెంట పార్టీ నాయకులు బొల్లెపల్లి శ్రీనివాస్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, సత్యపాల్, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల పణికుమార్, ఎండి షో యబ్, వింజం శ్రీధర్, రాము,దైద సత్యం, ఉన్నం ఈశ్వర్ తదితరులున్నారు.

# గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

సూర్యాపేట టౌన్, జనవరి 18, ప్రభాతవార్త:

గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ లో ఆదివారం గౌడ ఉద్యోగుల సంఘం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బెల్లంకొండ రామ్మూర్తి అధ్యక్షతన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన 39మంది గౌడ గ్రామ సర్పంచులను సన్మానించి మాట్లాడారు. పాలకులు బీసీ లకు చట్టసభల్లో 50!! రిజర్వేషన్ లు కల్పించాలని, మద్యం దుకాణాల్లో అన్నింటిని గౌడులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. గౌడుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కృషిచేసి మంచి గుర్తింపును తెచ్చుకోవాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కాంపాటి రాధాకృష్ణ, దేశ గాని పాపయ్య గౌడ్,అసోసియేట్ అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్ గౌడ్, కోశాధికారి గుణ గంటి వెంకటేశ్వర్లు, మెంచ్ కనకమల్లు గౌడ్,పులుసు సాయిబాబా గౌడ్,అల్లాడి సత్యనారాయణ గౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్, తుమ్మల శ్రీనివాస్ గౌడ్, మొక్క.రమేష్ గౌడ్, లింగాల రవి, సురభి శ్రీధర్, తండ అంజయ్య గౌడ్, జలగం పురుషోత్తం గౌడ్, చౌగాని వెంకన్న గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయిబాబా గౌడ్, సుధగాని నాగేశ్వరావు గౌడ్, పులుసు వెంకటయ్య గౌడ్,రేసు శ్రీనివాస్ గౌడ్ కక్కిరేణి నాగయ్య గౌడ్, శనగాని వెంకన్న, గౌడ్ గుణగంటి వెంకన్న,గౌడ్,బెల్లంకొండ శ్యామ్ గౌడ్, చీకూరి అనిల్ గౌడ్ మహిళా నాయకురాలు రాంబాయి, ,అల్లాడి పద్మావతి,తండ పద్మ, దంతూరి అంజలి, భూపతి స్వరూప, కవిత, హేమలత,గౌడ జర్నలిస్ట్ లు గునగంటి సురేష్ గౌడ్,రాగిరి మల్లేష్ గౌడ్, ఉయ్యాల నర్సయ్య గౌడ్,తండు వెంకటేష్ గౌడ్,దోసపాటి అజయ్ గౌడ్,గుడిపూడి రామకృష్ణ గౌడ్,కాటం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.






# మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మిర్యాలగూడ, జనవరి 18 ప్రభాతవార్త

202627విద్యా సంవత్సరానికి గాను మిర్యాలగూడ మండలం తుంగపాడు మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎల్. రంజిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతికి కొత్త ప్రవేశాలతో పాటు 7 నుండి 10 తరగతులకు ఖాళీ సీట్ల భర్తీకి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనవరి 28 నుండి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఏప్రిల్ 19న ప్రవేశపరీక్ష జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎల్.రంజిత కోరారు.

# హలో కామ్రేడ్...చలో ఖమ్మం

మిర్యాలగూడ, జనవరి 18 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం యాద్గారి పెల్లి గ్రామ నుండి ఖమ్మంలో జరిగే వంద సంవత్సరాల ముగింపు బహిరంగ సభకు తరలి వెళ్తున్నట్లు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల, రైతు, కార్మిక సమస్యలపై నిరంతరం సిపిఐ పార్టీ పోరాటంచేస్తుందన్నారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు 40 ప్రపంచ దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని, కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల కాలంలో చేసిన త్యాగాలను ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తు లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి పూర్వ వైభవం వచ్చే విధంగా ఈ బహిరంగసభలో రూపకల్పన చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి ఉదయ్ కుమార్, ఎర్రబోతు పద్మ, ఎస్కే షమీం, లింగంపల్లి సైదమ్మ, గువ్వల అంజయ్య, ఎండి రహీం,అంజమ్మ, బంటు రేణుక, ఎర్ర ప్రమీల, లత,బంటు దేవి వరప్రసాద్, సులోచన,బొబ్బ వెంకటేశ్వర్లు, యాదగిరితదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న అర్వపల్లి సర్పంచ్

జాజిరెడ్డిగూడెం, జనవరి 18 (ప్రభాతవార్త):



అర్వపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బైరబోయిన ఎల్లయ్య మామ, ఈదులూరు గ్రామానికి చెందిన నార్ల రాఘవులు అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమంలో అర్వపల్లి సర్పంచ్ విద్యాసాగర్, ఉపసర్పంచ్ మామిడి శ్రీను పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ డైరెక్టర్ బైరబోయిన సైదులు, వార్డు సభ్యులు నోముల కార్తీక్, మామిడి మల్లేష్, మేడి సంపత్, లింగంపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరబోయిన మహరాజు, బైరబోయిన ఎల్లయ్య, పోలోజు మదనాచారి, నోముల వీరనర్సయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు బైరబోయిన నాగేష్ తో పాటు గ్రామస్తులు మామిడి శ్రీనివాస్, కదారి నాగేంద్ర, బైరబోయిన భూమయ్య, కోప్పోజు వెంకన్న, బైరబోయిన సంతోష్, అంగోతు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 18, ప్రభాతవార్త:**

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఆరాధ్య దైవం, పేదల పెన్నిధి బడుగు ఎన్టీఆర్ అని టిడిపి జిల్లా నాయకులు మండవ వెంకటేశ్వర్లు అన్నారు. స్వర్గీయ మాజీ సీఎం సినీ నటుడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి ని హుజూర్ నగర్ పట్టణంలో పార్టీ నాయకులు ఆదివారం నిర్వ హించారు. కార్య క్రమం లో భాగంగా పట్టణంలోని టౌన్ హాల్ తో పాటు కోదాడ రోడ్డులో ఉన్న దివంగత ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలు చోట్ల పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దివంగత ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ని 1982 ని స్థాపించి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని కొనియాడా రు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో అధి కారం చేజిక్కించుకొని చరిత్ర సృష్టించిన ఘనత ఎన్టీ ఆర్ ది అన్నారు. రాష్ట్రంలో నాడు పేద, బడుగు వర్గాల సంక్షేమం కోసం 2 రూపాయలకే కిలో బియ్యం లాంటి ఎన్నో పథ కాలను అమలు చేశారని అన్నా రు. దివంగత ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి



చేయా లని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో టిడిపి పట్టణ అధ్యక్షు లు కొమ్మగాని వెంకటేశ్వ ర్లు టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తమ్మి శెట్టి రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి జక్కుల కిరణ్ యాద వ్, చల్లా వంశీ పోలగాని సురేష్ గౌడ్ మేకల వెంకటేశ్వర్లు, గుండె బోయిన వెంకన్న యాదవ్ వెంక టపతి రాజు, ఉదారి వెంక య్య, పెంద్రా సంపత్ పెండ్ర శ్రీను, వెంక ట్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు




# నేరేడుచర్ల మున్సిపాలిటీలో మహిళా ఓటర్ లె అధికం

**నేరేడుచర్ల జనవరి 18 ప్రభాత వార్త**

నేరేడుచర్ల మున్సిపాలిటీలో మహిళా ఓటర్లదె ఆదిక్యం, 15 వార్డులకు గాను 13 వార్డులలో మహిళా ఓటర్లే అధికంగా ఉండడంతో గెలుపు ఓటములలో ప్రధాన పాత్ర పోషించనున్నారు, మొత్తం ఓటర్లు 13746 ఉండగా పురుషులు 6629, మహిళలు 7136 మంది ఉన్నారు, ఇతరులు ఒక్కరు,ఒకటో వార్డులో పురుషులు 400 మహిళలు 435 మొత్తం 835, రెండవ వార్డులో పురుషులు 415 మహిళలు 474 మొత్తం889, మూడవ వార్డులో441 మహిళలు 495 మొత్తం 936,నాలుగవ వార్డులో పురుషులు398 మహిళలు 489 మొత్తం 887, ఐదవ వార్డులో పురుషులు 495 మహిళలు 495 మొత్తం 990, ఆరవ వార్డులో పురుషులు 479 మహిళలు 503 మొత్తం 982, ఏడవ వార్డులో పురుషులు 413 మహిళలు 454 మొత్తం 867, ఎనిమిదవ వార్డులో పురుషులు 468 మహిళలు 487 మొత్తం 955, 9వ వార్డులో పురుషులు 436 మహిళలు 472 మొత్తం 908, పదవ వార్డులో పురుషులు 461 మహిళలు 475 మొత్తం 936, 11వ వార్డులో పురుషులు 466 మహిళలు 523 మొత్తం 989, 12వ వార్డులో పురుషులు 463 మహిళలు 425 మొత్తం 888, 13వ వార్డులో పురుషులు 374 మహిళలు 425 మొత్తం 800, 14వ వార్డులో పురుషులు 464 మహిళలు 511 మొత్తం 975, 15వ వార్డులో పురుషులు 456 మహిళలు 453 మొత్తం 909 ఓటర్లు ఉన్నారు

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి వార్త

**చింతలపాలెం (ప్రభాతవార్త ) డిసెంబర్ 18:**



నిజాలను నిర్భయంగా వెలికి తీయడంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వార్త పత్రిక పనిచేస్తుందని మాజీ వైస్ ఎంపీపీ పొల్నాడి శ్రీనివాసరావు, ప్రస్తుత గుడిమల్కాపురం గ్రామ సర్పంచ్ పోల్నేడి నరసమ్మ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం వార్త పత్రిక 2026 క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. అవినీతి అక్రమాలను వెలికి తీయడంలో ఖీఖీ వార్త ఖీఖీపత్రిక ప్రధాన పాత్ర రాష్ట్రంలో పోషిస్తుందని మాట్లాడారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టింగ్ లో స్వర్ణ పథకం సాధించిన కావ్యకు సన్మానం

**నేరేడుచర్ల జనవరి 18 ప్రభాత వార్త**



నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామ పంచాయతీ ఆవరణలో అండర్ 19 క్రీడలో వెయిట్ లిఫ్టింగ్ లో స్వర్ణ పథకాన్ని సాధించిన వాడపల్లి కావ్య ను గ్రామ సర్పంచ్ షేక్ రహీముద్దీన్ , మండల అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డిలు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావ్య భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు

# సర్పంచ్ంతా శిక్షణా సధస్సులో పాల్గొనాలి

**.......యం.పి.డి.ఓ. ఖాజా అజ్గర్ అలి**



**మేళ్ళచెరువు జనవరి 18 ప్రభాతవార్త:** స్థానిక మండల పరిషత్ కార్యాలయములో జరిగిన సమావేశములో యం.పి.డి.ఓ. ఖాజా అజ్గర్అలీ మాట్లాడుతూ కోదాడ బాలాజీనగర్ కె.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల సర్పంచుల శిక్షణ సదస్సు కార్యక్రమాలను ఈనెల 19వ తేదీ నుంచి 23వ తేదీవరకు నిర్వహిస్తు న్నామని మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు తప్పనిసరిగా శిక్షణా సదస్సు లో 5రోజులు పాల్గొని గ్రామాల అభివృద్ధి గురించి శిక్షణ పొందాలని కోరారు. ఈ సమావేశములో సర్పంచ్లు, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు నేతల వేషధారణతో ఖమ్మం సభకు తరలిన కళాకారులు

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 18, ప్రభాతవార్త:**



ఆదివారం ఖమ్మం నగరంలో నిర్వహిస్తున్న భారత కమ్యూని స్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్స రాల భారీ బహిరంగ సభకు హుజూర్ నగర్ కు చెందిన పలు వురు రంగస్థలం కళాకారులు సిపిఐ సీనియర్ నాయకుడు, కళాకారుడు దొంతగాని సత్యనారాయణ నాయకత్వంలో ప్రపంచ కమ్యూనిస్టు అగ్ర నేతల వేషధారణతో తరలి వెళ్లారు. నాటి రష్యా అధినేత లెనిన్ గా గోవింద్, దొంతగాని మణిదీప్ స్టాలిన్ గాను, భద్రాచలం అల్లూ రి సీతా రామరాజు గా అలాగే ఎం శీను మహాత్మాగాంధీ గా,కస్తాల రామకృష్ణ భగత్ సింగ్ గా చక్క ని వేషాధారణతో ముస్తాబై తరలి వెళ్లారు. మహాసభకు వేష ధారణ తో తరలి వెళ్లి ఖమ్మంలో సిపిఐ పార్టీ ర్యాలీ నిర్వహిస్తున్న సందర్భం లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన వీరికి అనేక మంది కామ్రేడ్స్ వ స్వాగతం పలకటమే కాకుండా వారితో ఫోటోలు దిగేం దుకు ఎంతో ఆసక్తి చూపారు. వీరిని హుజూర్ నగర్ తో పాటు ఖమ్మం కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు ప్రత్యేకంగా అభినందించారు

# పేదల దేవుడు ఎన్టీఆర్.



**మఠంపల్లి. జనవరి 18 ప్రభాతవార్త.** ఎన్టీఆర్ పేదల దేవుడని ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిడిపి మఠంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బానోతు నాగేశ్వరరావు అన్నారు ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో భాష్యం నవీన్ యాదవ్ బానోతు వెంకట్రాం నాయక్ రావిరాల లింగయ్య కొర్లపాటి అమరయ్య తదితరులు పాల్గొన్నారు

# చొల్లంగి అమావాస్య అన్నదానానికి అపూర్వ స్పందన

**నేరేడుచర్ల జనవరి 18 ప్రభాత వార్త**



ఆదివారం వచ్చే చొల్లంగి (మోని) అమావాస్యకు పితృదేవత ఆశీస్సులు పొందడానికి విశిష్టమైన రోజు నేరేడుచర్ల లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్నదానానికి అపూర్వ స్పందన లభించింది, దాతల సహకారంతో సుమారు 500 మందికి అన్నదానం చేశారు, ప్రతి నెల అమావాస్య రోజు నిర్వహించే అన్నదానానికి సహకరించే అన్నదాతలకు కావున దాతలకు కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు,కొత్త లక్ష్మణ్, కందిబండ శ్రీనివాసరావు. ఊట్కూరు నటరాజ్ ,ఉప్పల పుల్లయ్య ,జూలూరు అశోక్ ,రాచకొండ విజయ్ ,భువనగిరి అంజయ్య, జగన్ సురేష్, నీల శ్రీనివాస్,నీలా రామ్మూర్తి, చారగుండ్ల వెంకటేశ్వర్లు, తడకమళ్ళ వరమేష్. పోతుగంటిసత్యనారాయణ,ఒరుగంటి గణేష్ ,పోతుగంటి రవి, వజ్రపు శ్రీనివాస్, వీరవెల్లి శ్రీనివాస్, గుండా సత్య నారాయణ, నోముల రామారావు,కామేశ్వరరావు, గజవెల్లి వెంకటేశ్వర్లు, పాల్వాయి గోపాలకృష్ణ, కందిబండ సురేష్ ,గజవెల్లి మధు, చక్క లక్ష్మణ్ తదితరులుపాల్గొన్నారు

# ఘనంగా ఎన్ టి ఆర్ వర్ధంతి

**నేరేడుచర్ల జనవరి 18 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఆదివారం నేరేడుచర్ల లో ఘనంగా నిర్వహించారు , స్థానిక ప్రధాన కోడలు వద్ద ఎన్ టి ఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగానివాళులు పండ్లు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య , పొనుగోటి జంగయ్య ప్రదాన కార్యదర్శి చందమల్ల వెంకన్న , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు వల్లంశెట్ల రమేష్ బాబు నాగండ్ల శ్రీధర్ మాజీ సర్పంచ్ సుంకరి క్రాంతి కుమార్, ఏనుగంటి పుల్లయ్య, చెరుకూరి మాల్యాద్రి, చిత్తలూరి పెద్ద సైదులు, ధశరధ ,వల్లభనేని మాధవరావు, రవికుమార్, బాలకృష్ణ సుబ్బారావు, వెంకటయ్య చారి, నగేష్ నాగయ్య నాగులు నాయక్ ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# వనిత క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**నేరేడుచర్ల జనవరి 18 ప్రభాత వార్త** నేరేడుచర్ల వాసవి వనిత క్లబ్ స్థానిక ఎస్ ఆర్ కె అపార్ట్మెంట్ లో సమావేశమై2026 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు, వాసవి క్లబ్ ఐఇఎస్ ఆఫీసర్ రాచకొండ విజయలక్ష్మి కి1010 ఫామ్ సమర్పించారు , నూతన వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలుగా చారు గుండ్ల మల్లిక, ప్రధాన కార్యదర్శిగా ఆర్ ఊర్మిళ , కోశాధికారి గా జగిని శివానిలు ఎన్నికయ్యారు, పీఆర్ఓ గరిణె అరుణకుమారి , డిస్ట్రిక్ట్ చైర్మన్ లు కందిబండ వాసంతి , వీరవల్లి శ్రీలత , గరిణె జ్యోతి , ఈగ భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు

# రాజపేటలో భక్తిశ్రద్ధలతో మాస శివరాత్రి వేడుకలు

రాజపేట జనవరి 18, ప్రభాతవా



మండల కేంద్రమైన రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మాస శివరాత్రి సందర్భంగా శనివారం రాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వేంకట రామకృష్ణ ప్రసాద శర్మ మంత్రోచ్చారణలు చేయగా పరమశివుడికి పంచామృత ఫలరస అభిషేకాలు, శతఘట అభిషేకం, అలంకరణ భజన కార్యక్రమాలు జరిగాయి. మంగళ హారతి మంత్రపుష్పం అనంతరం తీర్థ ప్రసాద వితరణ వేద ఆశీర్వచనం కార్యక్రమాలు జరిగాయి. నంగునూరు రాజు, కోనూరు బిక్షపతి, ఉప్పల రమేష్, బిర్రు భాగ్య, భోగ లత, పుష్ప, ఉప్పల స్వప్న, మనీష్,మనస్విని తదితరులున్నారు.

## సామూహిక పారాయణం

రాజాపేట జనవరి 18, ప్రభాతవార్త

రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి జై శ్రీమన్నారాయణ భక్త బృందంతే సామూహిక సహస్ర పారాయణం జరిగింది. లలిత సహస్ర పారాయణం విష్ణు సహస్ర పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమ జరిగింది. బిర్రు భాగ్య, భోగ లత, ఉప్పల స్వప్న, పుష్ప ఉన్నారు.

## నాట్లు వేసిన అందని రైతు భరోసా...: మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్



రాజాపేట, జనవరి 18 ప్రభాతవా

యాసంగిలో రైతులు వరి నాట్లు వేశారని అయినా ప్రభుత్వం ఇప్పటికీ రైతు భరోసా నిధులు వారి ఖాతాలో జమ చేయలేదని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. ఆదివారం సట్టు తిరుమలేష్ దంపతులు కు ఇటీవల కాలిన తీవ్ర గాయాలు పరిశీలించి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సింగారం గ్రామ ఉప సర్పంచ్ కొవ్వూరి కర్ణాకర్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించగ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెట్టుబడి సాయం లేక రైతులు మైక్రో ఫైనాన్స్ వద్ద అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చి అవి తీర్చే మార్గం లేక అప్పులపాలు అవుతున్నార న్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే అప్పులు ఎక్కువ అయి ఆత్మహత్య చేసుకుంటున్న రైతుల వివరాలు ప్రభుత్వం వెల్లడించాలన్నారు. రెండున్నర ఏళ్లలో 420 హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ మున్సిపల్ ఎన్నికల్లోను మోసానికి తెరలేపిందన్నారు. ప్రజలంతా గమనించి కాంగ్రెస్ పార్టీని మట్టి కనిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, బొందుగుల సర్పంచి పయ్యావుల ఎల్లయ్య, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, బాలకిషన్, బాలకృష్ణ, బొందుగుల గ్రామ శాఖ అధ్యక్షులు గోపగాని యాదగిరి గౌడ్ లున్నారు.

## సట్టు దంపతులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రాజాపేట, జనవరి 18 ప్రభాతవా

ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మంటలతో తీవ్ర గాయాలు అయిన రాజపేట మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ రజని దంపతులను ఆదివారం మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆశించారు. . ఈ కార్యక్రమంలో ఎడ్ల బాలలక్ష్మి, గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, సంధిల భాస్కర్ గౌడ్, ఎల్లయ్య, చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, బాలకిషన్, బాలకృష్ణ, బొందుగుల గ్రామ శాఖ అధ్యక్షులు గోపగాని యాదగిరి గౌడ్ లున్నారు.

## ఆదర్శ గ్రామాన్ని ఆగమాగం చేస్తున్న నాయకులు.



ఆలేరు ,జనవరి 18, ప్రభాతవార్త :

ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆలేరు మండలంలోని ఆదర్శ ఉత్తమ గ్రామపంచాయతీగా గుర్తింపు పొందిన బహుదూర్ పేట గ్రామపంచాయతీని రాజకీయ నాయకులు ఆగమాగం చేస్తున్నారని బహదూర్ పేట గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం గ్రామస్తులు నిర్వహిస్తున్న నిరవధిక నిరసన దీక్ష మూడో రోజుకు చేరుకుంది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలు కలిసి గ్రామ అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తున్నారని అన్నారు. తమ డిమాండ్లు పరిష్కరించకపోతే రేపు జరిగే మున్సిపల్ ఎన్నికల్లో గ్రామంలో ఉన్న ఓట్లను వినియోగించకుండా ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామ అభివృద్ధి పై దృష్టి సారించి గ్రామపంచాయతీ గా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమం లో దొంతుల సరేష్, ఖమ్మంపల్లి నరేశ్, దొంతుల ఎల్లేష్, రాములు, వట్టిపల్లి లక్ష్మణ్, రాములు,శేఖర్,బుగ్గనవీన్ పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతాన్ని పరిశీలించిన డి.ఎస్.పి

తుర్కపల్లి ,జనవరి 18 ప్రభాత వార్త



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ శివారులో పులి రెండు దూడలను చంపిన ప్రదేశాన్ని ఆదివారం డిఎస్పి శ్రీనివాస్ నాయుడు పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన అటవీ శాఖ అధికారులతో కలిసి ముందస్తు చర్యలపై సూచనలు చేశారు. సమీప గ్రామస్తులను కూడా అప్రమత్తం చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సిఐ మాదాసు శంకర్ గౌడ్, ఎస్ఐ మహమ్మద్ తకియోద్దీన్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి ,జనవరి 18 ప్రభాతవార్త

తుర్కపల్లి కేంద్రానికి చెందిన పెండెం రవీందర్ నేత మరణించడంతో ఆయన కుటుంబానికి గ్రామ యువకుడు గోగికర్ శ్రీను 25 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి పరామర్శించారు ఈ కార్యక్రమంలో 8వ వార్డు సభ్యురాలు తరుణ్ సుమని శ్రీహరి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్ ,బలరాం, రాములు, శంకర్, బాలరాజు, కృష్ణ ,ఆకుల భాస్కర్, సాయి, నవీన్, విశాల్, పాల్గొన్నారు

## ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ కి లేదు:



ఆలేరు, జనవరి 18, ప్రభాతవార్త :

మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని, ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా విఫలమైందని మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ . రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు పూర్తిగా అమలుకాక ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని, ఆలేరు గడ్డపై మరోసారి బిఆర్ఎస్ పార్టీనే చైర్‌పర్సన్ పదవిని దక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఆలేరు మున్సిపల్ పరిధిలోని 12 వార్డుల్లో ఆశావహుల మధ్య త్రిముఖ పోటీ నెలకొందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు నూతన ఉత్సాహంతో ఎన్నికల బరిలోకి దిగుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, సెక్రటరీ జనరల్ కుండే సంపత్, మాజి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మొరిగాడి వెంకటేష్, జంపాల దశరథ, వట్టిపల్లి మొగలి మల్లయ్య, జింకల రామకృష్ణ, పంతం కృష్ణ, పూల శ్రవణ్, పల్లె మహేష్, కటకం బాలరాజు, గొర్రె మియా, టింకు, ప్రశాంత్, సీసా మహేశ్వరి, కవిత, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.




## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆలేరు యువతకు అరుదైన గౌరవం



ఆలేరు, జనవరి 18,ప్రభాతవార్త:

ఈ నెల జనవరి 26న న్యూఢిల్లీ లో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆలేరు మండలం షరాజీపేట గ్రామానికి చెందిన యువతకు పాల్గొనే అరుదైన అవకాశం లభించింది. ఈ అవకాశాన్ని కల్పించిన అందే మ్యూజిక్ అకాడమీకి చెందిన, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అంగడి భాస్కర్ (అందే) కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. శారజీపేట గ్రామం నుంచి కంతి దిలీప్, కంతి విక్రం, కె. సందీప్, కె. ప్రశాంత్, కందుల నాగరాజు, గ్యాదపాక అజయ్, పంగ విజయ్, గాదపాక ఫణిందర్, గాదపాక దినేష్, చంద్రశేఖర్, నరసింహ, రవితేజ, ఆనంద్ తదితర యువకులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన డప్పు కళాకారులు, సంగారెడ్డి గ్రూప్ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ కళా ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా ఆలేరు మండల ప్రజలు, కళాకారులు ఆనందం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర స్థాయిలో గ్రామీణ కళలకు గుర్తింపు రావడం గర్వకారణమని తెలిపారు.

## ఇబ్రహీంపూర్ పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తుర్కపల్లి ,జనవరి 18 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎఫ్ఓ సుధాకర్ రెడ్డి కోరారు. ఆదివారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ ఫారెస్ట్ ప్రాంతంలో పులి సంచారం చేసి గ్రామానికి చెందిన రైతు మాటూరి కృష్ణ



బావి వద్ద ఒక లేగ దూడను చంపి, మరొక చిన్న లేగ దూడను పులి అపహరించుకు పోయిందని తెలియడంతో ఆయన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పులి సంచరించినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. 24 గంటలు వరకు తమ సిబ్బంది చుట్టుపక్కల ఫారెస్ట్ లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామస్తులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, తమ వ్యవసాయ బావుల వద్ద ఉన్న పశువులను ,మేకలను తమ ఇంటి వద్దకు తీసుకొని వెళ్లి కట్టేసుకోవాలని అన్నారు. ఒంటరిగా బావుల వద్దకు వెళ్లవద్దని, గుంపులుగా వెళ్లాలని అన్నారు. బావుల వద్ద వ్యవసాయ పొలాలకు కరెంటు షార్ట్ లు పెట్టవద్దని ఈవిధంగా పెట్టినచో కరెంటు షార్ట్కు పులి చనిపోవడం జరుగుతుందని అది చనిపోతే అట్టి రైతులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. టైగర్ను రక్షించే బాధ్యత అధికారులతో పాటు ప్రజల పైన కూడా ఉందని అన్నారు. చుట్టుపక్కల ప్రాంత ప్రజలు రాత్రి సమయాల్లో ఒంటరిగా బావుల వద్దకు, పరిసర ప్రాంతాలకు వెళ్ళవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జావిద్ హుస్సేన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శాలిని, శేఖర్ రెడ్డి, పార్వతి, ఎల్లేశం ,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు నర్మదా, శ్రీనివాస్, మల్లేశం, లిఖిత, పురుషోత్తం పాల్గొన్నారు

# వెంపటి పాఠశాల నుంచే రాష్ట్ర క్రీడా పాఠశాలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

**తుంగతుర్తి. జనవరి 18. ప్రభాతవార్త.**

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరోసారి తన ప్రతిభను రాష్ట్ర స్థాయిలో నిరూపించింది.తెలంగాణ క్రీడ ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రం జేఎన్ఎస్ ఆవరణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించి నాలుగవ తరగతి ప్రవేశానికి మండల పరిధిలోని వెంపటి పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు గౌరు అక్షయ్ కుమార్, చిర్ర కీర్తన ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణం అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట రామనరసమ్మ అన్నారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆదివారం ఘనంగా సన్మానించి మెమొంటో అందజేసి అభినందనలు తెలియజేసి మాట్లాడుతూప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా క్రీడా పాఠశాలలకు విద్యార్థులు ఎంపికవుతూ రావడం వెంపటి పాఠశాల ప్రత్యేకతగా నిలుస్తోందన్నారు. క్రీడా పాఠశాలలో ఒకే దగ్గర పాఠాలు,క్రీడా



నైపుణ్యం శిక్షణ ఉంటుందని,11 రకాల క్రీడాంశాలలో శిక్షణ ఇస్తున్నామని అన్నారు.క్రీడలతో పాటు విద్యలోనూ సమతుల్య శిక్షణ అందిస్తున్న ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఈ విజయానికి మూలకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, బండారు భవాని, మిట్ట గడుపుల విక్రం, మాలోతు కృష్ణ, రామణ బోయిన మోనిక, అబ్బ గాని మంజుల, శీలోజు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**తిరుమలగిరి జనవరి 18 ప్రభాతవార్త.**

త్వరలో జరగబోయే తిరుమలగిరి మున్సిపాలిటీలో 15 వార్డులకు 15 కాంగ్రెస్ కౌన్సిలర్లే గెలుపు ఖాయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు ఆదివారంనాడు తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ ముఖ్య కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో జరగబోయే తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికలలో 15 వార్డులలో 15 కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్లు గెలవాలని వారికి చెప్పారు కొత్త పాత తేడా లేకుండా అందరితో కలుపుకొని పోవాలని ఆయన సూచించారు వార్డులలో పోటీ చేసేవారు వారి వారి వార్డుల ఇన్చార్జి లకు వారి పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు ఏది ఏమైనా తిరుమలగిరి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు 15 కు 15 గెలుపే లక్ష యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ పి ఎస్ సి ఎస్ మాజీ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి గంట బిక్షం రెడ్డి దుంపల కృష్ణారెడ్డి తిరుమలి యాదగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్ కందుకూరి అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సి.పి.ఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీలో చేరిక

**తుంగతుర్తి . జనవరి 18.ప్రభాతవార్త.**

ప్రభుత్వం సంఘటిత అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలను నిరక్ష య్లం చేస్తూ వారి హక్కులను హరించే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు ఆదివారం మండల పరిధిలోని తూర్పు గూడెం లో జరిగిన సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఫాసిస్టు మతోన్మాద పరిపాలకులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. కార్మిక వర్గం కొట్లాడు సాధించుకున్న 8 గంటల పని హక్కును 4 లేబర్ చట్టాలతో హరించి వేసి 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టిన అతి నీచ ఘన చరిత్ర బిజెపి ది అన్నారు. పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టడంలో బిజెపి ప్రభుత్వం ఉందని ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఆహార కొరత తీర్చేందుకు ఏర్పడిన మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ చట్టాన్ని సవరిస్తూ పేరు మారుస్తూ గ్రామీణ వ్యవసాయ కూలీలను ఉపాధికి దూరం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన 12



కుటుంబాల కార్యకర్తలు సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కారింగుల వెంకన్న, మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య,సీనియర్ పాత్రికేయులు బైరబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు గుండగాని వెంకన్న, చామల రమేష్, వెంకన్న, లక్ష మ్మయ్య ,రాములు ,శ్రీనివాస్ ,మనోహర్ ,హుస్సేన్, మహేష్, బిక్షం ,నరసయ్య ,ఐలయ్య ,చంద్రయ్య ,యాదయ్య , బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతకు అరైవ్-అలైవ్ సందేశం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 18(ప్రభాత వార్త):**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్–అలైవ్ కార్యక్రమం సందర్భంగా అర్వపల్లి జంక్షన్, అర్వపల్లి దేవాలయం ఎదుట రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని మద్దిరాల మండలం జెడ్పీహెచ్ఎస్ గోరంట్ల ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపరాదని, కారు ప్రయాణికులు సీటు బెల్టు ధరించాలని సూచించారు. అలాగే వాహనదారులు అతివేగం, నిరక్ష య్లంగా డ్రైవింగ్ చేయవద్దని, మాదకద్రవ్యాలు, గంజాయికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానంద చార్యులు,



దేవాలయ చైర్మన్ అన్నిరెడ్డి రాజేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరసింగ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపాక సత్యం, అర్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రాంబాబు, జాజిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, దేవస్థానం డైరెక్టర్లు జెర్రీ పోతుల సోమయ్య, బీరవోలు శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజు, శిగ నసీర్ గౌడ్, యాదగిరి, మధు చారి, పార్టీ నాయకులు, భక్తులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ఆదివారం భక్తుల కిటకిట

**జాజిరెడ్డిగూడెం, జనవరి 18 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం కొండలలో వెలసిన అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రానికి ఆదివారం అమావాస్య కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం నుంచే స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి పండితుల నుండి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర స్థాపకులు రజిత జనార్ధన్, ఘనపురం నరేష్, బాలమురళి కృష్ణ, ఇంద్రారెడ్డి, అర్చకులు భీం పాండే, అంకిత్ పాండే పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.



## సూర్యాపేట వార్త



# లంబాడి సర్పంచ్లను సన్మానించిన లంబాడి నాయకులు



**తిరుమలగిరి జనవరి 18 ప్రభాతవార్త.**

మా తండాలో మా రాజ్యం లంబాడి హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లాలో నూతనంగా గెలుపొందిన తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం రాఘవపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ చిరంజీవి నాయక్ ని సన్మానం చేసిన లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ట్రైబర్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబాల్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి భూక్య కోటేష్ నాయక్ ధరావత్ నాగన్న సందీప్ నాయక్ శ్రీమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బహిరంగ సభకు బయలుదేరిన సిపిఐ శ్రేణులు

**.తిరుమలగిరి జనవరి 18 ప్రభాతవార్త .**



భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నాడు ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు తిరుమలగిరి మండలం తొండ గ్రామం నుండి సిపిఐ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు .ఈ కార్యక్రమాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లముల యాదగిరి జెండా ఊపి ప్రారంభించారు వారు మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడేది కేవలం ఎర్రజెండ మాత్రమే అని అన్నారు. యువత అన్యాయాలను ఎదిరించి ధర్మం వైపు అడుగు వేయాలని అది కేవలం ఎర్రజెండా తో మాత్రమే సాధ్యం అని అన్నారు. భూమి, సూర్యుడు, ఆకాశం ఉన్నంతకాలం ఎర్రజెండా బతికే ఉంటుందని అన్నారు. ఖమ్మం బహిరంగ సభకు తరలి వెళ్లిన వారిలో కార్యకర్తలు అభిమానులు వెళ్లారు.

# మృతుల కుటుంబాల ను పరామర్శించిన ఎమ్మెల్యే మందుల సామేలు

**తుంగతుర్తి. జనవరి 18. ప్రభాతవార్త .**



నిర్వహణలో భాగంగా నల్గొండ నుండి తుంగతుర్తి మండలానికి వస్తున్న ప్రధానోపాధ్యాయురాలు గీతారెడ్డి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ఓ కల్పన జాజిరెడ్డిగూడెం వద్ద జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇరువురు ఉపాధ్యాయురాళ్ళు మృతి చెందారు. దీనితో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదివారం నల్గొండలో వారి కుటుంబాలను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ బోధనా అందిస్తున్న ఇరువురు ఉపాధ్యాయురాళ్ళు ఒకే ఘటన లో మృతి చెందిన విచారకర విషయం అని, గాయాలకు గురైన తుంగతుర్తి హెడ్మాస్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారం హెడ్మాస్టర్ సునీత రాణిలకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**ఆత్మకూరు, జనవరి 18**

:స్వర్గీయ నందమూరి తారక రామారావు పేదల గడప వద్దకే సంక్షేమాన్ని తీసుకెళ్లిన గొప్ప నాయకుడు, సంఘ సంస్కర్త అని ఆలేరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రేగు బాల నరసయ్య కొనియాడారు. ఆత్మకూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బల పద్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి, పక్కనే ఉన్న కామ్రేడ్ ధర్మపక్షం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాల నరసయ్య మాట్లాడుతూ తెలుగు ప్రజలపై జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని, కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారని అన్నారు. కేంద్రంలో అహంకారపూరిత ప్రభుత్వాన్ని పడగొట్టి సంకీర్ణ రాజకీయాలకు మార్గం చూపిన యుగపురుషుడు ఎన్టీఆర్‌కి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో



తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు బొబ్బల పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి సామ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మామిడి మోహన్‌రెడ్డి, పట్టూరి శంకర్, స్వామి లక్ష్మీ ృనారాయణ, బత్తిని ఆగయ్య, నాతి బిక్షపతి, గోవర్ధన్, మల్లం నరసయ్య, నల్ల దయానందం, నియోజకవర్గ నాయకులు మచ్చ నరసింహ గౌడ్, కళ్యాణ్, బాబురావు గౌడ్, ముక్కెర్ల శ్రీశైలం యాదవ్, సుంచు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సర్పంచ్, వార్డు సభ్యులకు గీత కార్మికుల ఘన సన్మానం

**ఆత్మకూరు(ఎం), జనవరి 17 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గౌడ సామాజిక వర్గం నుంచి విజయం సాధించిన సర్పంచ్, వార్డు సభ్యులను గౌడ సొసైటీ, కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలకు శాలువాలు కప్పి, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సొసైటీ అధ్యక్షుడు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు గౌడ్ మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలిచిన ప్రతినిధులు గ్రామాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో గౌడ సంఘం అభివృద్ధి చెందితే సమాజం మొత్తం ముందుకు వెళ్తుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా



గౌడ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు ధనలక్ష్మి ృ చందర్ గౌడ్, వార్డు సభ్యులు రాగటి మచ్చగిరి గౌడ్, బూడిద శేఖర్ గౌడ్, గడ్డం సతీష్ గౌడ్, లోడి సోములు గౌడ్, నాతి శంకరమ్మ, రంగ సంధ్యలను ఘనంగా సన్మానించారు. అనంతరం విలేకరుల యూనియన్ జిల్లా కన్వీనర్ చెరుకు మల్లేష్ గౌడ్ ను శాలువా, మెమెంటోతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పరకాల అంజయ్య గౌడ్, నాతి రాజు గౌడ్, పొన్నగాని జహంగీర్ గౌడ్, మల్లం మణి గౌడ్, పరకాల వెంకటేష్ గౌడ్, డైరెక్టర్లు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక పోరుకు సిపిఎం సిద్ధం

**సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్**

**భువనగిరి రూరల్ జనవరి 18 ప్రభాతవార్త**

:భువనగిరి పట్టణ మున్సిపాలిటీ లో పోటీకి సిపిఎం సిద్ధంగా ఉన్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్ లో పట్టణ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై సిపిఎం పోరాటం చేయడంలో ఎనలేని కృషి చేస్తుందని, పేదలకు ఇండ్ల స్థలాల కోసం దశల వారి పోరాటాలు నిర్వహించి ఇండ్లు ఇప్పించడంలో సిపిఎం పాత్ర ముఖ్యమైందన్నారు. ఇప్పటికీ 700 సర్వే నెంబర్లో పట్టాలిచ్చిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పోరాటాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఎర్రజెండా అండగా ఉంటుందని వారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన రాజలేని పోరాటాలను



నడుపుతుందన్నారు. నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే సిపిఎం అభ్యర్థులను భువనగిరి మున్సిపాలిటీలో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ,సిపిఎం సీనియర్ నాయకులు గద్దె నరసింహ, కొలుపుల వివేక్ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత పని చేయాలి

**బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత పనిచేయాలని ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 30వ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ చేపట్టిన జ్ఞానమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నేటి యువత మహనీయుల అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఉపసర్పంచ్ అరిగి శ్రీధర్ ముదిరాజ్ ఒక నూతన ఆలోచన విధానంతో రాజ్యాంగం అందరికీ అందుబాటులో తెచ్చేందుకు రాజ్యాంగ గ్రంథాలను ఎమ్మార్పీఎస్ నాయకులకు అందజేశారు.



ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు కాడిగళ్ళ బాబు, బొడ్డు రజిత భాస్కర్, కడెం వెంకటేష్, కడెం సంపూర్ణ కిరణ్, పెంటబోయిన భాను శ్రీ వేణు, మాజీ సర్పంచ్ లు సుర్వి వేణు గౌడ్, శివగళ్ళ ఇస్తారి, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు చిన్నగల్ల అశోక్, దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ భూషపాక మల్లేష్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగస్వామి, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు బండమీది శ్రీరామ్ గౌడ్, నాయకులు మంద ఉప్పలయ్య, కడిగల్ల భూపాల్, కడెం బీరప్ప, బొడ్డు శివ బాబు, తోట మహేష్, చిలకగూడెం బాబు, మంద ఆనంద్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు వర్ధంతి

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి18**

మండల కేంద్రంలోని తెలుగుదేశం వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మాట్లాడుతూ పేదల బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన మహా నాయకుడు అని కొని యాడారు. పటువారి వ్యవస్థను రద్దు చేసిన ఘనత నందమూరి తారక రామారావు కె దక్కిందన్నారు. ఈ సందర్భంగా పేదలకు, వృద్ధులకు పండు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు సహకార సంఘం చైర్మన్ విరిగినేని అంజయ్య, ఉడుతూరి నరసింహారెడ్డి, పసుపులేటి వెంకటేశ్వర్లు, సీనియర్ విద్యావేత్త కట్ట నరసింహారావు, ఉన్నం పెద్ద నారాయణ చేకూరి సుధాకర్, బ్రహ్మన్న, రమణారెడ్డి, కోమటి వెంకన్న బొల్లం బాలయ్య యాదయ్య, భాస్కర్, శ్రీను, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



## మైనార్టీ గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**గుర్రంపోడు, జనవరి 18, ప్రభాతవార్త:**

గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం మైనార్టీ బాలుర గురుకుల జూనియర్ కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారూక్ తెలిపారు. ఈనెల 16 నుండి ఆన్ లైన్ దరఖాస్తులు ప్రారంభమైనట్లు తెలిపారు. కళాశాలలో ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో 40 సీట్ల చొప్పున 80 సీట్లు ఉన్నాయన్నారు. ఆఫ్ లైన్ దరఖాస్తులు కళాశాలలో సమర్పించాలని తెలిపారు. పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రేఖ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అడివెంల కబడ్డీ పోటీలు విజయవంతం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 18 (ప్రభాతవార్త):**

సంక్రాంతి సందర్భంగా అడివెంల గ్రామంలో రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రేఖ బోయలపల్లి నేతృత్వంలో జరిగిన ఈ పోటీల్లో క్రీడాకారులు బాగా రాణించి విజయం సాధించగా, రేఖ చారిటబుల్ ట్రస్ట్ తరఫున వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. క్రీడాకారుల కష్టపడి సాధించిన విజయం గ్రామానికి గర్వకారణంగా నిలిచిందని, యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో రేఖ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రేఖ బోయలపల్లి, డైరెక్టర్ మడ్డి పద్మ, గ్రామ సర్పంచ్ కలకోట్ల శైలేందర్, పేరెల్లి ఉపేందర్, వజ్జె రవి, తాడూరి గట్టయ్య, బోయిళ్ల తిరుమల్, బైళ్ళ శైలేందర్ పాల్గొన్నారు. భవిష్యత్తులో క్రీడాకారుల ప్రయాణం విజయవంతంగా కొనసాగాలని కార్యనిర్వాహకులు ఆకాంక్షి ంచారు.

## శివ స్వాములకు అన్నప్రసాద వితరణ

**ఆత్మకూరు, జనవరి 18ప్రభాతవార్త**



:ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక దీక్షలో ఉన్న శివస్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొల్లోజు భాగ్యలక్ష్మి ృ, క్రీశే" కొల్లోజు బిక్షపతి దంపతుల మనవరాలు నేత్రశ్రీ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షలో ఉన్న శివస్వాములకు బిక్ష రూపంలో అన్నప్రసాదాన్ని అందజేశారు. అనంతరం శివస్వాములు నేత్రశ్రీ కుటుంబ సభ్యులను ఆశీర్వదించి, ఆ చిన్నారికి ఆయురారోగ్యాలు, విద్యాబుద్ధులు, సుఖసంతోషాలు కలగాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి ృ చందర్ గౌడ్ ప్రత్యేకంగా పాల్గొని అన్నదాన సేవను అభినందించారు. భక్తి సేవతో పుట్టినరోజు జరుపుకోవడం ఆదర్శనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుశివస్వామి అయోధ్యతో పాటు నరసింహ, శ్రీశైలం, శ్యామ్, విజయ్, ఉపేందర్, సందీప్, సాయి, రాజు, మల్లేష్, విప్లవ్, రవి, సురేష్ తదితర శివస్వాములు పాల్గొన్నారు.

## చల్లూరు కురుమ సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక..

**రాజాపేట జనవరి 18 ప్రభాతవా ర్త**



రాజపేట మండలం చల్లూరు గ్రామంలో ఆదివారం రోజున చల్లూరు కురుమ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు : దిడ్డిగా రమేష్ ప్రధానకార్యదర్శి: చేట్యూరి స్వామి కోశాధికారి: దొడ్డి రాములు ఉపాధ్యక్షులు: బైకని తిరుపతి, వీసా కరుణాకర్ , బింగి సాయి గౌరవ సలహాదారులు: బింగీ కరుణాకర్ , బోడపట్ల ఎల్లయ్య ప్రచార కార్యదర్శి: చాడ బంగారి సహాయ కార్యదర్శులు గుమ్మల నాగేందర్ , శెట్టి ఓజోన్ కార్యవర్గ సభ్యులు: మీసా కోటేశ్వర్, చెంచు బాల కుమార్, చేట్యూరి భాస్కర్ , దిడ్డిగ అనిల్, వడి అనిల్, చిగుళ్ల రాజు, కామల్ల శరత్ లుగా ఎన్నుకొనగా ఈ కార్యక్రమంలో కుల పెద్దలు సంఘం సభ్యులు పాల్గొన్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన దిడిగ రమేష్ ను పలువురు సత్కరించి అభినందించారు.

## రాజపేట మండలం ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ నూతన అసోసియేషన్ ఎన్నిక



**రాజాపేట జనవరి 18 ప్రభాతవా**

ర్రాజపేట మండలం ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులు అధ్యక్షతన బిర్రు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీ అధ్యక్షుడి ఎన్నిక జరిగినది. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు బిర్రు శ్రీనివాస్, అధ్యక్షులు కటకం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి బూడిద నరేష్, ఉపాధ్యక్షులు మల్యాల భరత్ కుమార్, కోశాధికారి ఎలగందుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కోనేటి విజయ్,గొర్రెకల్ ఉపేందర్, సహాయ కార్యదర్శి కుందారపు స్వామి, బచ్చలి శేకర్, ఫోటోగ్రఫీ వీడియో వీడియోగ్రఫీ నూతన కమిటీలో ధరలు నిర్ణయించుకున్నారు. యూనియన్ సలహాలు సందేహాలకు కట్టుబడి ఉంటామని చెప్పారు.

## రాజపేటలో సిపిఐ ప్రదర్శ న



**రాజాపేట, జనవరి 18 ప్రభాతవా**

స్తిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న భారీ సభకు రాజపేట నుంచి సిపిఐ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ సందర్భంగా సిపిఐ రాజపేట నాయకులు మాట్లాడుతూ, వందేళ్లుగా పార్టీ కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ దేశ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. పార్టీ విధానాలు ప్రజల సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఖమ్మంలో జరుగనున్న ఈ వందేళ్ల సభకు రాష్ట్ర, జిల్లా స్థాయి సిపిఐ నాయకులు హాజరుకానున్నారని, ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపనుందని సభకు రాజపేట నుంచి బయలుదేరిన సిపిఐ కార్యకర్తలు అభిప్రాయ పడ్డారు. సిపిఐ వందేళ్ల సభకు రాజపేట నుంచి బయలుదేరిన సీపీఐ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం, జిల్లా కౌన్సిల్ సబ్యులు మూల పోచయ్య ఇంజా హేమలత బహుపేట వెంకటయ్య ఎండీ దస్తగిరి జంగా అంజయ్య నంద మల్లేశం గొల్లూరి రాములు ముక్క పోచయ్య తరిగిప్పుల సిద్ధులు తధితరులున్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం



**నడిగూడెం, జనవరి 18, ప్రభాతవార్త:**

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.సంక్రాంతి పండుగ పురస్కరించుకొని వైవిఆర్ యువసేన ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ముగిశాయి.గెలుపొందిన విజేతలకు శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మేరాజుద్దిన్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అన్నారు. క్రీడాకారులు క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించి, మంచి క్రీడాకారులుగా ఎదగాలని, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా క్రీడలు నిర్వహించిన వైవిఆర్ యువసేన సభ్యులను, బహుమతి దాతలను అభినందించారు. ప్రధమ బహుమతి కృష్ణానగర్ టీమ్, ద్వితీయ బహుమతి డివిఎంసిసి నడిగూడెం, తృతీయ బహుమతి వై వి ఆర్ యువసేన నడిగూడెంలకు దాతలు బహుమతులను నగదుతో పాటు షీల్డ్ లను అందజేశారు. కార్యక్రమంలో యస్ఐ జి .అజయ్ కుమార్,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజ్,మొదటి బహుమతి దాత కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపురెడ్డి సురేందర్ రెడ్డి,ద్వితీయ బహుమతి దాత, పసుపులేటి శ్రీనివాస్,తృతీయ బహుమతి ధాత ఎలుగూరి కిరణ్, బెస్ట్ బహుమతి దాత గడ్డం కొమరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,బాణాల నాగరాజ్,పళ్లా వెంకటరెడ్డి, ఆసిఫ్,వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్, కాసాని మాధవి గోపి నాథ్, నీటి సంఘం చైర్మన్ వెంకటేశ్వర్లు,పిడి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఇంతియాజ్, క్రీడా నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శివాలయం పునర్నిర్మానాన్ని చేపడతాం



**రాజాపేట, జనవరి 18 ప్రభాతవార్త**

రఘునాథపురం గ్రామంలో అతి పురాతనమైన శివాలయం పునర్నిర్మాణం కోసం గ్రామంలోని శివాలయం లో గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ అధ్యక్షతన మొదటి సమావ్నేశ జరిగింది. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు, దాతల సహకారంతో ఆలయ పునర్నిర్మానాన్ని అతి త్వరలో చేపడతామని తదుపరి సమావేశంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీని కూడా ప్రకటిస్తామని తెలిపారు . గ్రామ ప్రజల చిరకాల వాంఛ అయిన శివాలయ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని కులాలకి ,పార్టీలకి అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని ఆలయ పునర్నిర్మాణంలో పాల్గొని ప్రతి ఒక్కరు సంకల్పంతో పని చేయాలని గ్రామ పెద్దలకి సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఐక్యమత్యంతో కలిసి పనిచేసి శివాలయం పునర్మానాన్ని అతి త్వరలో పూర్తి చేయాలని అందుకోసం తన వంతు సహకారాన్ని అందిస్తానన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం అన్ని కుల సంఘాల అధ్యక్షులు గ్రామ పెద్దలు యువకులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## అన్నదానం

**రాజపేట, జనవరి 18 ప్రభాతవా**

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. రఘునాథపురం గ్రామంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇమ్మడి చంద్రయ్య ఇమ్మడి గంగమ్మ ఇమ్మడి లత ల జ్ఞాపకార్థం ఇమ్మడి శ్రీనివాసులు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. రఘునాథపురం అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

## గ్రామ అభివృద్ధికి సహకరించాలి



**నడిగూడెం, జనవరి 18, ప్రభాతవార్త:**

నడిగూడెం గ్రామాభివృద్ధికి క్లాస్మేట్స్ సహకరించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. కొల్లు పాపాయి చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1988 89 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వా విద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న పాఠశాలలో గుండు విజయరామరాజు అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన దున్నా శ్రీనివాస్ స్వర్ణ దంపతులను పూలమాలలు, శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలలో క్లాస్మేట్స్ నన్ను సన్మానించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని సన్మానించిన క్లాస్మేట్స్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.క్లాస్మేట్స్ అందరూ సహాయ, సహకారాలు అందిస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శకుంతల,కొండలమ్మ, సైదావతి,రజియా గురువారెడ్డి,ఉపేందర్, ఆనంద భాస్కర్, రియాజ్,వెంకటరమణ,రమేష్,సురేందర్ రెడ్డి, లోకోష్,బాలాజీ,మహమ్మద్ ముజీబ్, నరసింహారావు, గురుస్వామి, ఇస్మాయిల్,లింగయ్య, సత్యనారాయణ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందాం

**మునగాల, జనవరి 18, ప్రభాతవార్త :**



మునగాల 2005లో యూపీఏ వన్ ప్రభుత్వం లో వామపక్ష పార్టీలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి దాన్ని స్థానంలో జిరాంజీ పథకం తీసుకురాటం ఇది పేదల వ్యతిరేకమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. ఆదివారం సాయంత్రం మునగాల మండల జాతాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్ట రక్షణ కోసం ప్రజలందరూ ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. మోడీ అనుసరిస్తున్న రైతాంగ కార్మిక విధానాలను ప్రతికటిస్తూ ప్రజలందరూ ఉద్యమంలో పాల్గొనాలని అన్నారు. భారత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలు అప్పచెప్పేందుకు మోడీ తాహతహలడుతున్నారని ఆయన విమర్శించారు .మోడీ విధానాలకు వ్యతిరేకంగా రేపు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమం లో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ జాతరలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూరి స్వరాజ్యం ,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవర వెంకటరెడ్డి ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జానయ్య, వ్యవసాయం సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరె రామకృష్ణారెడ్డి , వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు సరికొండ నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వినోద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కిన్నెర వెంకన్న, గడ్డ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఏడాదిగా ఎదురుచూపులే

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు తప్పని తిప్పలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అర్హులైన నిరుపేద కుటుంబాలకు అందని ద్రాక్షగా మారుతోంది. ఏడాది కావస్తున్నా చాలా గ్రామాల్లో లబ్ధిదారులకు రూపాయి కూడా జమ కాకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఈ పథకం గత సంవత్సరం జనవరి 26న అంకురార్పణ జరిగినప్పటికీ ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 73 మండలాల పరిధిలో గల 1782 గ్రామాలకు గాను కేవలం 73 గ్రామాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు అందాయి. మిగిలిన గ్రామాల్లోని లబ్ధిదారులందరు నిత్యం ప్రభుత్వ కార్యాలల చుట్టూ చెప్పులు అరిగేల తిరుగుతూనే ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామ పంచాయతీలు ఉన్నప్పటికీ కేవలం 17 గ్రామాల లబ్ధిదారులకు మాత్రమే, అదే సూర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు ఉంటే కేవలం 23 గ్రామాల లబ్ధిదారులకు మాత్రమే, అదే నల్గొండ జిల్లాలో 869 గ్రామాలు ఉంటే కేవలం 33 గ్రామాల లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు అందాయి. పైలెట్ ప్రాజెక్టు పేరుతో కొన్ని ఎంపిక చేసిన గ్రామాలకే నిధులు విడుదల కావడం వల్ల మిగతా గ్రామాల ప్రజలు ఎదురుచూపులకే పరిమితమయ్యారు. పథకం ప్రారంభంలో ప్రతి అర్హుడికి ఏడాదికి నిర్దిష్ట మొత్తంలో ఆర్థిక సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినా, క్షేత్రస్థాయిలో అమలు నత్తనడకగా సాగుతోంది. లబ్ధిదారుల జాబితాల తయారీ, ఆధార్ అనుసంధానం, బ్యాంకు ఖాతాల ధ్రువీకరణలో జాప్యం జరగడంతో అనేక మంది పేరు ఉన్నా డబ్బులు రాలేదని వాపోతున్నారు. మండల స్థాయిలో పైలెట్ గ్రామాలుగా ఎంపికైన కొన్ని చోట్ల మాత్రమే మొదటి విడత నిధులు జమ కాగా, మిగతా గ్రామాలు పూర్తిగా నిరక్ష్యాన్లికి గురయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. మా పేరు జాబితాలో ఉందని చెప్పారు. ఏడాది కావస్తున్నా రూపాయి పడలేదుఅంటూ వృద్ధులు, వితంతువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని గ్రామాలకు ఒకేసారి నిధులు విడుదల చేయాలని, అర్హులైన వారందరికీ వెంటనే భరోసా సాయం అందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇదిలా ఉండగా గత ఏడాది జనవరి25 నాటికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే నాలుగు పథకాల్లో భాగంగా గ్రామ సభల్లో లబ్దిదారుల నుంచి ఆర్జీలనుస్వీకరించారు. నల్లగొండ జిల్లాలో 15485, సూర్యాపేట జిల్లాలో 22186, యాదాద్రిభువనగిరి జిల్లాలో 11551 దరఖాస్తులనులబ్దిదారుల నుంచి స్వీకరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద శ్రీకారం చుట్టిన ఈ పథకం కేవలం పైలెట్ గ్రామాలకే పరిమితమైంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో పైలెట్‌గ్రామాలుగా ఎంపికైన 17 గ్రామాల్లో 335మంది లబ్దిదారులను గుర్తించారు. ప్రస్తుతం వీరికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులుఅందుతున్నాయి. 2023 24 ఆర్థిక సం. రంలోచేపట్టిన ఉపాధి హామీ పథకంలో కనీసం 20రోజుల పని చేసి ఉండటంతో పాటు సెంటుభూమి లేకుండా ఉండాలన్న నిబంధనలనుస్పష్టం చేసింది. దీంతో యాదాద్రి భువనగిరిజిల్లాలో 17 మండలాల పరిధిలో గల 427గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద 10517 మంది లబ్దిదారులనుఅర్హులైవారిగా గుర్తించి సంబంధిఅధికారులు ప్రభుత్వానికి నివేదికలనుపంపించారు. ఎంపిక చేసిన లబ్దిదారులకుసుమారుగా రూ.6.31కోట్ల నిధులను విడుదలచేయాల్సి ఉందని అధికారులు గుర్తించారు.

### అధికారులు గుర్తించిన జాబితా ఇదే

..యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇందిరమ్మఆత్మీయ భరోసా కింద అధికారులు గుర్తించినజాబితా ఇలా ఉంది. అడ్డగూడూరు మండలంలో419, ఆలేరులో 519, ఆత్మకూర్ (ఎం.)లో514, భువనగిరిలో 1028, బీబీనగర్ లో 623, బొమ్మలరామారంమండలంలో 374, చౌటుప్పల్లో 1056, గుండాలలో 544, తుర్కపల్లిలో 239, మోటకొండూరులో 389, మోత్కూరుమండలంలో347 , సంస్థాన్ రాయణపురంలో 1105, పోచంపల్లిలో 477, రాజాపేటలో 700, రామన్నపేటలో 911, వలిగొండ మండలంలో551, యాదగిరిగుట్ట మండలంలో 691 మందిచొప్పున జిల్లాలో మొత్తం 10517 మందినిఇందిరమ్మ ఆత్మీయభరోసాకుఅర్హులుగాఅధికారులు గుర్తించారు.

# లక్కీడ్రాల పేరుతో మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

.జిల్లా ఎస్పి నరసింహ.

సూర్యాపేట, జనవరి 18, ప్రభాతవార్త:



బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై రాష్ట్ర వ్యాప్తంగా కఠిన చర్యలతో ఆ దందాకు దాదాపు బ్రేక్ పడటంతో, ఇప్పుడు కొందరు సోషల్మీ డియా, ఇ న్ఫ్లూయె న్సర్లు సోషల్ మీడియా వేదికగా "లక్కీ డ్రా" పేరుతో కొత్త మోసాలకు తెరలేపుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి గారు కోరారు. కార్లు, బైకులు, ఖరీదైన గ్యాడ్జెట్లు ఇస్తామంటూ అమాయక ప్రజలను ఆకర్షించి నగదు దోచుకుంటున్న ఘటనలు పెరుగుతున్నాయని, తెలిపారు. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో లక్కీ డ్రా పేరుతో జరుగుతున్న మోసాలపై రాష్ట్రంలో కొన్ని ముఖ్య నగరాల్లో, పట్టణాల్లో పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు తమ ఫాలోయింగ్‌ను ఉపయోగించి డ్రాలో పాల్గొంటే కచ్చితంగా బహుమతి అన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి డ్రాలకు ఎలాంటి చట్టబద్ధత లేదు. బహుమతులు అందకుండా ప్రజలు మోసపోవడమే జరుగుతోందని స్పష్టం చేశారు. లక్కీ డ్రా పేరుతో డబ్బులు వసూలు చేయడం, ప్రజలకు లాభాల ఆశ చూపించి మోసం చేయడం నేరమని అన్నారు. ఈ తరహా కార్యకలాపాలు ది ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (బ్యానింగ్) యాక్ట్, 1978 కింద నేరంగా పరిగణించబడతాయని పేర్కొన్నారు. చట్టాన్ని అతిక్రమించి లక్కీ డ్రాలు నిర్వహించే వారిపై, వాటిని ప్రమోట్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఇలాంటి వాటిని నిర్వహించిన, ప్రోత్సహించిన ఎంతవారిపైనైనా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

# కోదాడలో టూరిస్టు పాలన... షాడోల పెత్తనం..

## టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులకు మీరు ప్రారంభోత్సవాలు..

## కోదాడలో అవినీతి అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధం

కోదాడ, జూన్ 18, ప్రభాతవార్త:



గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆచరణకు అమలు కాని వాగ్దానాలను చేయడంతో పాటు కోదాడ నియోజకవర్గం ప్రజలంతా తమ కుటుంబ సభ్యులు లేనని నమ్మబలికి గెలిచిన ఎమ్మెల్యే తమ సమస్యలు చెప్పుకుందామంటే నెలకు మూడు సార్లైనా దర్శనం ఇవ్వడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోదాడ పట్టణంతోపాటు మండలానికి ఒక షాడో ఎమ్మెల్యే తయారై ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని, అధికారులతో కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. పోలీసుల చిత్రహింసలతోనే దళిత బిడ్డ రాజేష్ దుర్మరణం పాలయ్యారని, ఇప్పటివరకు అసలు దోషి సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయలేదని, ఆయనను కాపాడుతుంది ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తం అని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లో సీసీ ఫుటేజీలను బహిరంగపరచాలని, రాజేష్ మృతికి చిత్రహింసలే కారణమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధారాలు బహిర్గతం చేసినప్పటికీ ఎస్సై ని సస్పెండ్ చేయకపోవడం శోచనీయమన్నారు. దోషులకు శిక్ష పడేంత వరకు దళిత ఉద్యమాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోరాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. నాడు ఎమ్మెల్యేగా నియోజకవర్గం లో తాను శంకుస్థాపనలు చేసి పూర్తిచేసిన అభివృద్ధి పనులకు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి దంపతులు ప్రారంభోత్సవాలు చేస్తున్నారు తప్పితే రెండు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి జరిగింది ఏమీ లేదని ఉదాహరణలతో వివరించారు. నియోజకవర్గంలోని బేతవోలు నారాయణ గూడెం. తదితర గ్రామాల్లో పోలీసులు అక్రమంగా తమ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడంతోపాటు దాడులు నిర్వహించారని, దాడులు, ఉద్యమాలు తమకు కొత్తవి కావని విద్యార్థి దశ నుంచే ఉద్యమాల నుంచి ఎదిగానని, ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చానని, తమ పార్టీ కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో తనకు తెలుసునని, ఇక సహించేది లేదని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా చెబుతున్నానని పోలీసులు అధికార పార్టీకి తాబేదారులుగా మారితే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కోదాడ పట్టణ స్టేషన్ అధికార పార్టీకి కార్యాలయంగా మారిందని, అకారణంగా ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇసుక, మట్టి మాఫియాలకు అండగా ఉంటూ దండుకుంటున్న ముడుపులు ఎవరికోసమని అసహనం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే ప్రత్యక్ష ఉద్యమ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కోదాడ మున్సిపాలిటీ అవినీతి కంపులో కొట్టుమిట్టాడుతుందని , పాలన గాడి తప్పిందన్నారు. తీర్మానాలు లేకుండా కోటి రూపాయల అవినీతి జరిగినప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. మున్సిపాలిటీ కొత్త భవనానికి మార్చేందుకు రవాణాకు 25 లక్షలు బిల్లు వేసి అవినీతి చేసినప్పటికీ పట్టించుకున్న దిక్కు లేదన్నారు. ఇక టెండర్లు లేకుండా అవినీతికి పాల్పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. ఆర్డిఓ చొరవ తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తక్షణమే లబ్ధిదారులకు అందజేయాలన్నారు. గ్రీన్ ట్రిబ్యునల్ నోటీసులతో కోదాడ పట్టణంలో నిరుపేదలు భయభ్రాంతులకు గురవుతుంటే తాము ఓదార్చి భరోసా ఇచ్చామని, తాము వెళ్లేదాకా ఎమ్మెల్యేకి ఈ విషయం తెలియకపోవడం దురదృష్టకరమన్నారు. పైగా టిఆర్ఎస్ పై విమర్శలు చేయటం ఆమె అవగాహన రాహిత్యానికి నిదర్శనమ న్నారు. కోదాడ పట్టణంతోపాటు నియోజకవర్గంలో జరిగిన అవినీతి, అభివృద్ధిపై తాము బహిరంగ చర్చకు సిద్ధమని, అనామకులతో మాత్రం కాదన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు ఎస్కే నయీమ్, జానకి రామాచారి, దేవ బత్తిని సురేష్, తొగరు రమేష్, నర్సిరెడ్డి, ఉపేందర్, శివాజీ, భాగ్యమ్మ నాయకులు పాల్గొన్నారు.

# పల్లెర్ల శివారులో జోరుగా ఇసుక దందా

ఆత్మకూరు(ఎం), జనవరి 18, ప్రభాతవార్త



:ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. ట్రాక్టర్ యజమానులు రాత్రింబవళ్లు ఎలాంటి భయం లేకుండా ఇసుకను దొంగతనంగా తరలించి విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ దందా పట్ల సంబంధిత అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఇసుక అక్రమ తవ్వకాల కారణంగా భూగర్భ జలమట్టం తీవ్రంగా పడిపోతున్నదని, వ్యవసాయ బావులు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణానికి, వ్యవసాయానికి తీవ్ర నష్టం కలిగిస్తున్న ఈ అక్రమ ఇసుక రవాణాను తక్షణమే నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# నేటి నుండి ప్రధానమంత్రి సంసద్ క్రీడోత్సవాలు

రాజాపేట, జనవరి 18 ప్రభాతవా



ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవంలో భాగంగా నేటి నుండి రాజాపేట గురుకుల పాఠశాలలో జరగబోయే వాలీబాల్ ఆలేరు అసెంబ్లీ స్థాయి పోటీలకు పి.డి వెంకటేశ్వర్లు సమక్షంలో ఆదివారం జరిగింది. ఆలేరు నియోజవర్గం సంబంధించి అన్ని మండలాల వాలీబాల్ టీమ్స్ యొక్క డ్రా తీసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజపేట సర్పంచ్ కోయ మధు పాల్గొని డ్రా తీసారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బూర్గు శేఖర్ రెడ్డి, గాండ్ల నర్సింగరావు, కుమ్మరి లక్ష్మణ్, సాధన బోయిన శంకర్, పుల్లెం గారి శ్రీకాంత్, మెండు భగవాన్ రెడ్డి, చాపురం శ్రీశైలం, కోనేటి శ్రీరాంతదితరులు పాల్గొన్నారు.